సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 12 మే 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 199
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ పౌర్ణమి రా.9.01, విశాఖ పూర్తి, వర్జ్యం ఉ.11.38 నుంచి 1.25 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.21 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

## మళ్లీ గెలికితే విధ్వంసమే

### ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది

- అమెరికాకు తేల్చి చెప్పిన ప్రధాని మోడీ
- మాకు మధ్యవర్తిత్వం అవసరం లేదు
- పీఓకే, ఉగ్రవాదుల అప్పగింతపై మాత్రమే చర్చలు
- పాకిస్తాన్‌కు భారత్ బిగ్ మెసేజ్
- పాక్ యుద్ధంలో ఓడిపోయింది
- పీవోకే విషయంలో ఎవరి జోక్యం వద్దన్నది మా అభిమతం
- యూఎస్ వైస్ ప్రెసిడెండ్ జేడీవాన్స్‌తో ప్రధాని మోడీ


6 లో

పాకిస్తాన్ చర్చల్లో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే) తిరిగి పొందడం, ఉగ్రవాదుల అప్పగించపై మాత్రమే ఉంటుందని భారత్ అమెరికాకు స్పష్టం చేసింది. కాశ్మీర్ విషయంలో మాకు చాలా స్పష్టమైన వైఖరి ఉంది, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) తిరిగి రావడం అనే ఒకే ఒక విషయం మిగిలి ఉంది. ఇంకేమీ మాట్లాడటానికి లేదు. ఉగ్రవాదులను అప్పగించడం గురించి వారు మాట్లాడితే, మనం మాట్లాడుకోవచ్చు. మాకు వేరే ఏ అంశం ఉద్దేశం లేదు. భారత్ పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించాలని మేము కోరుకోవడం లేదు. అనే విషయాన్ని ప్రధాని మోడీ, అమెరికాకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

## గీత దాటితే తాట తీస్తాం

### ప్రధాని మోడీతో త్రివిధ దళాధిపతులు

- కాల్పుల విరమణ తర్వాత ఉద్రిక్తతలపై చర్చ
- బాంబు పేలుళ్లు, కాల్పులు, హైజాక్స్, సైబర్.. బయో కెమికల్ అటాక్స్ పలు అంశాలపై వివరణలు
- అన్నీ ఉగ్రదాడుల కిందే లెక్కగా పరిగణిస్తామన్న అధికారులు
- టెర్రర్ అటాక్స్ ఎట్టి పరిస్థితులనూ సహించేదన్న ప్రధాని మోడీ
- శత్రుదేశం తుపాకి వాడితే మీరు మిసైల్‌తో సమాధానం ఇవ్వండని సూచన


6 లో

భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ అనంతరం.. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివిధ దళాధిపతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రక్షణమంత్ర రాజ్నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాప్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ హాజరయ్యారు. ఆపరేషన్ సింధూర్, కాల్పుల విరమణ అంశంతో పాటు.. భారత్-పాక్ సైనికాధికారుల సమావేశం, సరిహద్దు భద్రత, సైనిక సన్నద్ధతపైనా చర్చించారు.

### ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్

దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది.

- 100 మంది టెర్రరిస్టులను చంపేశాం.. పక్కా ప్లాన్‌తో అటాక్ చేశాం
- ఆపరేషన్ తీరును వివరించిన భారత త్రివిధ దళాలు

6 లో

### ఆపరేషన్ సింధూర్ విక్రమ్ మిస్రీపై ట్రోలింగ్ ఒవైసీ ఖండన

- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీకి అండగా ఒవైసీ
- ప్రభుత్వ నిర్ణయాలకు ఉద్యోగులను నిందించొద్దని వెల్లడి


3 లో

### వేగంగా సిట్ విచారణ

- విచారణకు హాజరుకావాలని సిట్ నోటీసులు
- స్పందించని నిందితులు
- ఆదివారం సిట్ విచారణకు హాజరుకాని నిందితులు

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### చెట్ల కింద నిరీక్షణకు తెర

- నేటి నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్
- అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్


3 లో

ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

### టీజీ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల



3 లో

- విడుదల చేసిన సీఎం రేవంత్
- ఇంజినీరింగ్‌లో అబ్బాయిలదే హవా
- ఇంజినీరింగ్‌లో పల్లా భరత్‌చంద్రకు, అగ్రికల్చర్-ఫార్మాలో సాకేత్‌రెడ్డికి ప్రథమ ర్యాంకు

### సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

- నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యమేలుతుంది
- ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుంది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు


3 లో

### మా నినాదం జిత్నే ఆబాది ఉత్నే ఇస్సేదారి

- తెలంగాణ బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉందా..?
- బీజేపీలో కీలక పదవులకు బీసీలు పనికి రారా?
- రాష్ట్రపతికి పంపించిన చట్టాన్ని ఆమోదించే బాధ్యత బీజేపీ తీసుకోవాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


3 లో

దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడోయాత్ర సందర్భంగా జిత్నే ఆబాది ఉత్నే ఇస్సేదారి అని దేశ వ్యాప్తంగా ఉన్న సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కుల గణన చేస్తామని మా నాయకుడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, అందులో భాగంగానే తెలంగాణలో బీసీ కుల గణన నిర్వహించామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

### అంతా ఇంతే!




మరి ట్రంప్ జోక్యం ఎందుకు సార్

### మురళీ నాయక్ అంత్యక్రియల్లో మంత్రి నారా లోకేష్

- భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళి
- పార్థీవదేహం వద్ద అంజలి ఘటించి సెల్యూట్
- తల్లిదండ్రులకు పరామర్శ
- అధికార లాంఛనాల మధ్య మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి
- పార్థీవదేహాన్ని స్వయంగా మోసిన మంత్రి లోకేష్ దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలన


2 లో

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కల్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళులు అర్పించారు.

### 72,519 మంది రైస్ కార్డ్ సేవలు వినియోగించుకున్నారు

- మే 15 నుంచి వాట్సప్ గవర్నన్స్ ద్వారా రేషన్ దరఖాస్తుల స్వీకరణ
- రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

నూతన రైస్ కార్డుల జారీకి సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.


2 లో

### ఏపీ హైకోర్టుకు సెలవులు


2 లో

12 నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు ప్రకటించారు. తిరిగి జూన్ 16 నుంచి పూర్తిస్థాయి కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.

### కాళ్ల బేరానికి వచ్చిన గంటల్లోనే తోక జాడించింది

- పాకిస్థాన్ కాల్పుల విరమణ నాటకాలను ఎవరూ నమ్మవద్దు
- పాక్ దుశ్చర్యలకు ఎక్కడో ఒక చోట ముగింపు పలకాలి
- నరేంద్ర మోడీ నాయకత్వంలో గట్టి గుణపాఠం చెప్పాలి... ఇది దేశ ప్రజలందరి కోరిక
- వీర జవాన్ మురళీ నాయక్ భౌతికకయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్


2 లో

మన దేశం ఎప్పుడూ యుద్ధం కావాలని కోరుకోలేదు. పొరుగు దేశాల మీద యుద్ధాలు చేసిందీ లేదు. మనల్ని మనం సంరక్షించుకోవడానికి ఇప్పుడు యుద్ధం చేయక తప్పని పరిస్థితి. పాకిస్థానే ఈ పరిస్థితికి కారణమని ఉప ముఖ్యమంత్రి పవన్ స్పష్టం చేశారు.



# సోమశిల ద్వారా రెండో పంటకు నీరు ఇవ్వడం ఒక చరిత్ర : ఆనం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉమ్మడి నెల్లూరు , చిత్తూరు జిల్లాలకు సంబంధించి 5.24 లక్షల ఎకరాల (రబీ) రెండో పంటకు నీరు అందించడం ఒక చరిత్ర అని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆనం ఆత్మకూరు నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఉమ్మడి జిల్లా రైతాంగానికి గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల ద్వారా రెండో పంటకు సాగునీరు విడుదల చేయడం చరిత్రలో మొదటిసారని అన్నారు. గతంలో ఏనాడు నాన్ డెల్టా కు నీళ్లు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సహకారం, కృష్ణా జలాలు, పెన్నా పరీవాహక ప్రాంతంలో సమృద్ధి నీరు, సోమశిల, కండలేరులలో మిగులు జలాలు, సక్రమ నీటి నిర్వహణ సామర్థ్యంతో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు నీటి విడుదల సాధ్యమైందన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో అత్యధికంగా 1 లక్షా 80 వేల ఎకరాలకు ఇవ్వడమే జరిగిందని, రెండో పంటకు ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం ఇదే తొలిసారన్నారు.

ఇంత పెద్ద ఎత్తున నీరంది చడం పేద మధ్య తరగతి రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెరిగిన పెన్నా ఆయకట్టు ననుసరించి పెన్నా డెల్టా లోని 2 లక్షల ఎకరాలకు 22 టీఎంసీల నీరు, అలాగే నాన్ డెల్టా లోని 4 కాలువల ద్వారా లక్షా 64 వేల ఎకరాలకు 16 టి యం సి ల నీటిని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలు గుగంగ ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీలు నీటిని నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని వెంక టగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలలోని 36 వేల ఎకరాలకు, అలాగే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు తదితర నియోజకవర్గాలలోని 1లక్షా 24 వేల ఎకరాలు మొత్తం కలిపి ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఎకరాలకు రెండో పంటకు సాగునీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు.

# 72,519 మంది రైస్ కార్డ్ సేవలు వినియోగించుకున్నారు

- మే 15 నుంచి వాట్సప్ గవర్నన్స్ ద్వారా రేషన్ దరఖాస్తుల స్వీకరణ
- రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నూతన రైస్ కార్డుల జారీకి సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. ఆదివారం తెనాలిలో పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని నాదెండ్ల మాట్లాడుతూ ఈ సేవలను ఇప్పటివరకు 72,519 మంది వినియోగించుకున్నారని చెప్పారు., మే 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ (95523 00009 నంబర్‌కు హలో అని పంపి) ద్వారా కూడా ఇంటి నుంచే ఈ సేవలు పొందవచ్చును అని రాష్ట్ర ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఈనెల 8వ తేదీ నుంచి నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం , కార్డులను సరెండర్ చేయడం తదితర ఆరు రకాల సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందుకై దగ్గర్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించ బడిందని, ఈనెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డులను ఉచితంగా అందరికి అందిస్తామన్నారు. 2024 ఎన్నికల నేపథ్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయాల్సినదిగా భారత ఎన్నికల సంఘం గత ఏడాది మార్చిలో ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. తదుపరి ఈ కేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇకెవైసి ప్రక్రియ వల్ల నూతన రైస్ కార్డుల జారీ ఆలస్యం అయిందని, అయితే ఇప్పటి వరకు 95 శాతం మేర ఇకెవైసి ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు , 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించడం తో దాదాపు 6,45,765 మందికి ఇకెవైసి చేయడం జరగలేదన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం నుంచి కొత్త రైస్ కార్డు నమోదు తో పాటు ఆరు సేవలను అందిస్తున్నామన్నారు. మే 15 నుంచి ఇంటి నుంచే వాట్సప్ గవర్నన్స్ ద్వారా సేవలను పొందవచ్చు అన్నారు ఇందుకుగాను 9552300009 నెంబర్ కు హలో అని మెసేజ్ చేసి కొత్త రైస్ కార్డు నమోదు తో పాటు ఆరు సేవలను వినియోగించుకోవచ్చు అన్నారు. సంస్కరణలో భాగంగా ఈ కేవైసీ పూర్తయిన అందరికీ ఉచితంగా కొత్త స్మార్ట్ కార్డు రూపంలో రేషన్ కార్డు అందించబడుతుందన్నారు.... ఒకే కార్డులో కుటుంబ సభ్యుల వివరాలు కూడా ఉంటాయన్నారు.. అదేవిధంగా సింగిల్ గా ఉన్న వారికి కూడా రేషన్ కార్డు పొందవచ్చు అన్నారు..50 సంవత్సరములు పైబడి పెళ్లి కాని వారు... భార్యాభర్తల్లో ఒకరు విడిపోయిన వారి, ఒంటరి వారు .... అనాధాశ్రమంలో నివసించే వృద్ధులు కూడా నూతన రైస్ కార్డు నమోదు చేసుకోవచ్చన్నారు. మొట్టమొదటిసారిగా లింగమార్పిడి జరిగిన వారికి ఈ సేవలు అందింపబడతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ అందుకుంటున్న కళాకారులకు మరియు కొండ ప్రాంతాల్లో నివసించే చెంచులు యానాదులు వంటి 12 కులాలకు చెందిన (పి పి టి వై) వారికి ప్రత్యేకంగా ఏ ఏ వై కార్డులను అందించబడుతుంది అన్నారు... దీని ద్వారా వారికి 35 కిలోల బియ్యం అందజేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు.

# మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

- భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళి
- పార్థీవదేవం వద్ద అంజలి ఘటించి సెల్యూట్
- తల్లిదండ్రులకు పరామర్శ
- అధికార లాంఛనాల మధ్య మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి
- పార్థీవదేహాన్ని స్వయంగా మోసిన మంత్రి లోకేష్, దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కల్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళులు అర్పించారు. మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు. అనంతరం అగ్నివీర్ మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. మురళీ నాయక్ స్నేహితులు, బంధువులను పరామర్శించారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీ నాయక్ బంధువు, స్నేహితుడు రాజశేఖర్ తో జరిపిన వాట్సాప్ చాట్ ను మంత్రి పరిశీలించారు. మురళీనాయక్ జ్ఞాపకాలను ఈ సందర్భంగా బంధువులు పంచుకున్నారు. వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకి జై, వందేమాతరం అంటూ ప్రజలు, స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అగ్నివీర్ మురళీ నాయక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు భారీసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

**వీరజవాన్ మురళీ నాయక్ పార్థీవదేహాన్ని మోసిన మంత్రి లోకేష్**

వీరజవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. మురళీ నాయక్ పార్థీవదేహాన్ని స్వయంగా మోసారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను పూర్తిచేశారు. అంతకుముందు ఉదయం నుంచి వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి లోకేష్ దగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, సత్యకుమార్ యాదవ్, ఎంపి బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళ్ల బేరానికి వచ్చిన మూడు గంటల్లోనే పాకిస్థాన్ తోక జాడించింది



- పాకిస్థాన్ కాల్పుల విరమణ నాటకాలను ఎవరూ నమ్మవద్దు
- స్వయంగా పాక్ ఆర్మీ జనరల్ ఉగ్రవాదులను ప్రేరేపించి దేశంపై దాడి చేయించారు
- పాక్ దుశ్చర్యలకు ఎక్కడో ఒక చోట ముగింపు పలకాలి
- నరేంద్ర మోడీ నాయకత్వంలో గట్టి గుణపాఠం చెప్పాలి... ఇది దేశ ప్రజలందరి కోరిక
- మురళీ నాయక్ వీర మరణం బాధాకరం
- అమర వీరుడి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది
- వీర జవాన్ మురళీ నాయక్ భౌతికకయానికి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అనంతపురం బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మన దేశం ఎప్పుడూ యుద్ధం కావాలని కోరుకోలేదు. పొరుగు దేశాల మీద యుద్ధాలు చేసిందీ లేదు. మనల్ని మనం సంరక్షించుకోవడానికి ఇప్పుడు యుద్ధం చేయక తప్పని పరిస్థితి. పాకిస్థానే ఈ పరిస్థితికి కారణమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణ ప్రకటించిన మూడు గంటల్లోనే పాకిస్థాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి తోక జాడించిందన్నారు. కాల్పుల విరమణను మనం ఎవరూ నమ్మవద్దన్నారు. పాకిస్థాన్ అరాచకాలు మన దేశానికి ఇబ్బందిగా మారాయని చెప్పారు. ఈ దుశ్చర్యలకు ఎక్కడో ఒక చోట ముగింపు పలికేలా పాకిస్థాన్ కు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుణపాఠం చెప్పాలని ప్రజలు కోరుకుంటున్నట్టు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన అమర జవాను మురళీ నాయక్ భౌతికకాయానికి ఆదివారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లితండాలో నివాళులు అర్పించారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతి బాయి, శ్రీ శ్రీరాం నాయక్ లను ఓదార్చారు. చిన్న వయసులో మురళీ నాయక్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ గత నెల 22వ తేదీన పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి నేపథ్యంలోనే మన దేశం పాకిస్థాన్ కి అండగా ఉన్న టెర్రరిస్ట్ క్యాంపుల మీద దాడి చేసి ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేసింది. అందుకు ప్రతిగా సరిహద్దుల్లో పాకిస్థాన్ కూడా కాల్పులు ప్రారంభించడంతో మన దేశంలోని ఐదు సరిహద్దు రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల్లో అగ్నివీర్ గా 2022లో విధుల్లో చేరిన ఆంధ్రప్రదేశ్ కి చెందిన మురళీ నాయక్ అమరులయ్యారు. రైల్వే ఉద్యోగం వచ్చినా కాదనుకుని దేశం కోసం పని చేయాలనుకున్న యువకుడు మురళీ నాయక్. అవసరం అయితే దేశం కోసం ప్రాణాలు ఇస్తానని చెప్పి సైన్యంలో చేరిన 23 ఏళ్ల శ్రీ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవాల్సి రావడం బాధాకరం. సరిహద్దుల్లో ఉగ్రదాడులు, యుద్ధాలు జరిగితే దాని ప్రభావం దేశం మొత్తం కనబడుతుంది అనడానికి ఇది మరో ఉదాహరణ. చిన్న వయసులోనే ఈ అగ్నవీరుడు మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది.

**పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంతో దేశానికి ముప్పు :** ఉగ్రదాడికి వారం రోజుల ముందు పాకిస్థాన్ ఆర్మీ జనరల్ ఉగ్రవాదులను ప్రేరేపించి దాడికి ఉసిగొల్పారు. అనేక మంది అమాయకుల ప్రాణాలు అన్యాయంగా బలిగొన్నారు. 1947లో దేశం నుంచి విడిపోయారు. నాలుగుసార్లు యుద్ధాలు చేశారు. ఇప్పటికీ అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. అయినా పాకిస్థాన్ దాహం తీరలేదు. నిన్నటికి నిన్న కాల్పుల విరమణ అని ఒప్పుకొని దాన్ని ఉల్లంఘించిన ప్రభుత్వం అది. పాకిస్థాన్ కి ఒక విధానం అంటూ లేదు. వాళ్లు చేసే అరాచకాలు, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు భారత దేశానికి ఇబ్బందిగా మారాయి. ఢిల్లీ, ముంబై దాడులు కావచ్చు. కశ్మీర్ లో కావచ్చు, కోయంబత్తూర్, జమా మసీద్ పేలుళ్లు, గోకుల్ చాట్, లుంబినీ పార్క్ పేలుళ్లు కావచ్చు. వీటన్నింటికీ ఎక్కడో ఒక చోట ముగింపు పలకాలి. శ్రీ మోదీ గారి ప్రభుత్వం సరైన గుణపాఠం చెప్పాలని కోరుకుంటున్నారు.

**మురళీ నాయక్ కుటుంబానికి రూ. 25 లక్షల వ్యక్తిగత సాయం :** గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరఫున, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి తరఫున మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 50 లక్షలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించాం. ఆ కుటుంబానికి ఐదు ఎకరాల స్థలం, 300 గజాల ఇంటి స్థలంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం. మురళీ నాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తాం. ఆ కుటుంబానికి ఇంకా ఎలాంటి సాయం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వీర జవాను కుటుంబానికి నా వ్యక్తిగతంగా రూ. 25 లక్షల సాయం చేస్తాం. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర పరిస్థితులు రాకూడదని కోరుకుంటున్నాను. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రధాన మంత్రి గారికి, నాయకులకు, సైన్యానికి దేశ ప్రజలంతా అండగా ఉండాలి. ప్రతి ఒక్కరు అప్రమత్తతతో ఉండాలి. తీవ్రవాదులు దేశం మీద రకరకాల దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కాల్పుల విరమణను ఎవరూ నమ్మవద్దు. కాల్పుల విరమణ శాంతికి ఒప్పందం కాదు. ప్రత్యేక పరిస్థితుల్లో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చింది. కాళ్ల బేరానికి వచ్చిన మూడు గంటల్లోనే ఉల్లంఘనకు పాల్పడ్డారు. మురళీ నాయక్ నా అభిమాని కూడా అని తెలిసి చాలా బాధ కలిగింది. ఈ పరిస్థితుల్లో ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించేందుకు రావడం బాధాకరం మురళీ నాయక్ అందరికంటే దేశాన్ని ప్రేమించే వ్యక్తి. అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధ కలిగించింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది అన్నారు. జోహార్ మురళీ నాయక్ అంటూ నినదించారు. కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, శ్రీ సత్యకుమార్ యాదవ్, సవిత, మంత్రి పార్థసారధి, శాసన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మురళీ అంత్యక్రియల్లో పాల్గొన్న ఆరోగ్య మంత్రి సత్యకుమార్

- పార్థివ దేహం వద్ద అంజలి ఘటించిన మంత్రి సత్యకుమార్
- మురళీనాయక్ తల్లిదండ్రుల్ని పరామర్శించి మనో ధైర్యాన్నిచ్చిన మంత్రి సత్యకుమార్
- అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలు పూర్తి
- పార్థివ దేహాన్ని స్వయంగా మోసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన వీరజవాన్, అగ్నివీర్ మురళీనాయక్ అంత్యక్రియల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. కల్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతిక కాయాన్ని సందర్శించి అశ్రు నివాళులర్పించారు. మురళీనాయక్ పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం అగ్నివీర్ మురళీనాయక్ తల్లిదండ్రుల్ని పరామర్శించి మనో ధైర్యాన్నిచ్చారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీ నాయక్ తన బంధువులు, స్నేహితులతో చేసిన వాట్సాప్ చాట్ గురించి తెలుసుకున్న మంత్రి మరింత భావోద్వేగానికి గురయ్యారు. వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ ప్రజలు, స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అగ్నివీర్ మురళీ నాయక్ భౌతిక కాయానికి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఉవ్వెత్తున ప్రజలు తరలి రావడంతో అక్కడ దేశభక్తి సంద్రాన్ని తలపించింది.

**అధికార లాంఛనాలతో వీరజవాన్ మురళీనాయక్ అంత్య క్రియలు : కాడి పట్టిన మంత్రి సత్యకుమార్**

వీరజవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్...మురళీ నాయక్ పార్థివ దేహాన్ని స్వయంగా మోసారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను పూర్తిచేశారు. అంతకుముందు ఉదయం నుంచి వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి లోకేష్ తో పాటు మంత్రి సత్యకుమార్ పర్యవేక్షించారు. జిల్లా సైనికాధికారితో మాట్లాడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదర్స్ డే శుభాకాంక్షలు- మంత్రి జనార్ధన్ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళామ్మ తల్లులు, మాతృమూర్తులందరికీ 'మదర్స్ డే' శుభాకాంక్షలను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రకటించారు. అనుక్షణం అంతులేని ప్రేమను కురిపించే అమృతమూర్తి అమ్మ, బిడ్డలను నవమాసాలు మోసి, కని, పెంచి, పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దే ప్రతి అమ్మకు శతకోటి వందనాలన్నారు. స్వచ్ఛమైన ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో అనునిత్యం కంటికి రెప్పల బిడ్డలను కాపాడుకునే మాతృమూర్తులకు పాదాభివందనాలను ప్రకటించారు.

## అన్నదాత సుఖీభవ అర్హులకు ఆర్థికసాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇప్పటికే పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 6,000ను రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేసింది. మిగిలిన రూ. 14,000 సాయాన్ని మూడు విడతల్లో కూటమి ప్రభుత్వం రైతులకు అందించనుంది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు ముందే ఈ సాయాన్ని అందించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశగా చర్యలు సైతం మొదలు పెట్టింది. ప్రజా ప్రతినిధులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్కమ్ ట్యాక్స్ చెల్లించేవారికి ఈ పథకం వర్తించదు. రైతు సేవా కేంద్రాలకు ఫైనల్ లిస్ట్: జిల్లా స్థాయిలో పరిశీలన పూర్తయిన తర్వాత వెబ్‌ల్యాండ్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పింపిస్తారు. అక్కడ నుంచి ఆర్‌జీఎస్‌కు పంపిన తరువాత, ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం ఆధార్ అనుసంధానంగా అనర్హులను గుర్తిస్తారు. అనంతరం ఫైనల్ జాబితాను మళ్లీ రైతు సేవా కేంద్రాలకు పంపుతారు. అందులోని లబ్ధిదారులందరితో సంబంధిత అధికారులు ఈ-కేవైసీ చేపిస్తారు. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత ఉంటుంది. ఇందుకోసం రైతుసేవా కేంద్రాల వారీగా వెబ్‌ల్యాండ్ డేటాను గ్రామ వ్యవసాయ సహాయకులతో పాటు మండల వ్యవసాయ అధికారి లాగిన్లకు ఇచ్చారు. వెబ్‌ల్యాండ్‌లో సర్వే నెంబర్లు, రైతు పేరు, భూమి విస్తీర్ణం రైతు సేవాకేంద్రాల్లో పరిశీలిస్తారు. అనంతరం వ్యవసాయాధికారి లాగిన్‌కు ఆ వివరాలను పంపిస్తారు. ఆ తర్వాత జిల్లా వ్యవసాయ అధికారికి వివరాలు వెళ్తాయి. వెబ్‌ల్యాండ్‌లో ఏమైనా తప్పులుంటే వాటిని సరిచేస్తారు. క్షేత్రస్థాయిలో అనర్హులను గుర్తించి లిస్ట్ నుంచి తొలగిస్తారు. అర్హులంతా తమ వివరాలను రైతుసేవా కేంద్రాల్లో తమ వివరాలను రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలి: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఖరీఫ్ పెట్టుబడి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.రామారావు తెలిపారు. ఇప్పటికే పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతు సేవా కేంద్రంలో ఈనెల 20లోగా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## చిన్న తిరుమలేశునికి తిరుమల పట్టువస్త్రాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చిన్నతిరుమలేశునికి ఆదివారం జరగనున్న దివ్య కల్యాణమహోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన అధికారులు పట్టు వస్త్రాలు అందజేశారు. పట్టువస్త్రాలను శిరస్సుపై ఉంచుకుని ఆలయ ఆవరణలో ప్రదక్షిణలు నిర్వహించారు.

ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలో వైశాఖ మాస బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు ఆదివారం స్వామి వారు మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం సింహ వాహనంపై స్వామి వారి ఊరేగింపు జరగనుంది. అలాగే ఈరోజు రాత్రి 8 గంటలకు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. అనంతరం వెండి గరుడవాహనంపై స్వామివారి ఊరేగింపు జరగనుంది.

**చిన వెంకన్నకు టీటీడీ పట్టు వస్త్రాలు..**

కాగా చిన్నతిరుమలేశునికి ఆదివారం జరగనున్న దివ్య కల్యాణమహోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన అధికారులు పట్టు వస్త్రాలు అందజేశారు. పట్టువస్త్రాలను శిరస్సుపై ఉంచుకుని ఆలయ ఆవరణలో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఏఈవో నటరాజారావుకు అందించారు. స్వామి, అమ్మవార్ల కల్యాణం రోజున తిరుమల దేవస్థానం తరఫున అందించాలని కోరారు.

## వేగంగా సిట్ విచారణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు పెంచింది. నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి , ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్పలు ఆదివారం విచారణకు హాజరు కావాలని ఇటీవల అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. విజయవాడ సిట్ కార్యాలయానికి వచ్చి విచారణకు సహకరించాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. అయితే నిందితులు ఇంత వరకు సిట్ కార్యాలయానికి చేరుకోలేదు. అసలు వస్తారా, గైర్హాజరవుతారా అనే అంశాలపై అధికారులల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు వారి నుంచి ఎటువంటి సమాచారం రాలేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ముగ్గురి ముందస్తు బెయిల్ పిటీషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

**డబ్బులు వాళ్ల వద్దకే చేరాయి**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్టులో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు.

కాగా రాష్ట్రంలో పెను దుమారం రేపుతోన్న లిక్కర్ స్కాం సంబంధించి సిట్ ఇప్పటికే ఎంతో సమాచారాన్ని సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన పీఏ పైలా దిలీప్‌ను అరెస్ట్ చేసింది. వారిని కస్టడీలోకి తీసుకుని లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. అలాగే ఈ కేసులో మరికొన్ని అరెస్ట్‌లు కూడా జరిగాయి. ఈ కేసుకు సంబంధించి పలువురికి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు వారిని విచారించారు కూడా. లిక్కర్ స్కాం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమకు మధ్యంతర రక్షణ కల్పించాలని ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులను కోరినప్పటికీ వారికి నిరాశే ఎదురైంది.

## హైకోర్టుకు సెలవులు
### 12 నుంచి జూన్ 13 వరకు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హైకోర్టుకు ఈ నెల 12 నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు ప్రకటించారు. తిరిగి జూన్ 16 నుంచి పూర్తిస్థాయి కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అత్యవసర వ్యాజ్యాల విచారణకు వెకేషన్ కోర్టులు ఏర్పాటు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. మొదటి దశ వెకేషన్ కోర్టులు ఈ నెల 15, 22, 29వ తేదీల్లో విచారణలు చేపడతాయి. ఇందులో భాగంగా మే 15, 22వ తేదీల్లో న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌గా జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌గా విచారణలు చేయనున్నారు. మే 29న జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌గా జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌గా కేసులు విచారించనున్నారు. రెండోదశ వెకేషన్ కోర్టులు జూన్ 5, 12వ తేదీల్లో విచారణ చేపడతాయి. జూన్ 5, 12వ తేదీల్లో జస్టిస్ జస్టిస్ ఎం.కిరణ్మయి, జస్టిస్ టి.సి.డి.శేఖర్ డివిజన్ బెంచ్, జస్టిస్ కుంచం మహేశ్వరరావు సింగిల్ బెంచ్ నిర్వహిస్తారు.

సూర్య
విజయవాడ
సోమవారం
12 మే 2025






## టీజీ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: తెలంగాణ ఎప్‌సెట్ 2025 ఫలితాలు ఆదివారం ఉదయం 11 గంటలకు విడుదల అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ మేరకు ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను కూడా వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన విషయం తెలిసిందే. మొత్తంగా దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు ఎప్‌సెట్‌కు హాజరయ్యారు. టీజీ ఈఏపీసెట్ ఫలితాలతో పాటు తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సిలింగ్ తేదీలను కూడా ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ చూడొచ్చు. రిజల్ట్ డైరెక్ట్ లింక్ ఇదే.. క్లిక్ చేయండి. విద్యార్థులు ఈఏపీసెట్ హాల్ టికెట్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వంటి వివరాలు ఎంటర్ చేయడంతో విద్యార్థులు ఫలితాలను సెల్‌ఫోన్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఇప్పటికే ఇంజినీరింగ్ విభాగం, అగ్రికల్చర్ ఫార్మా విభాగం ఆన్సర్ కీ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో సంబంధం ఉన్న అధికారులు పాల్గొన్నారు.

# చెట్ల కింద నిరీక్షణకు తెర

**● నేటి నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ ● అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం ● వచ్చే నెల చివరినాటికి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ ● రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు వచ్చే కొనుగోలుదారులు, అమ్మకందారులు గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించవలసిన పరిస్థితిని మార్చుతూ, సబ్ రిజిస్టర్ కార్యాలయాలను ఆధునికీకరించడమే కాక, స్లాట్ బుకింగ్ విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకొస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే గత నెల పదవ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేశామని అక్కడ విజయవంతం కావడంతో ఈ నెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని ప్రకటించారు. వచ్చే నెల చివరినాటికి రాష్ట్రంలోని 144 సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదే స్పష్టం చేశారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామ్ని, ఇప్పటికే ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బందిని నియమించడం జరిగింద్ని తెలియజేస్తూ విజయవంతమైన ఈ విధానాన్ని ఉప్పల్, మహేశ్వరం మరియు మంచిర్యాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ప్రవేశపెడుతూ అదనంగా ఒక్కొక్క సబ్ రిజిస్ట్రార్ ని నియమించడం జరుగుతుంది అని తెలియజేశారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృాఎష్టిలో పెట్టుకొని స్బ రిజిస్ట్రార్ కార్యాల్యాల్ను వునర్వ్యస్తికరణ చేస్తున్నామ్ని, ఇందులో భాగంగా అధిక ర్ద్దీ, త్క్కువ ర్ద్దీ ఉన్న స్బ రిజిస్ట్రార్ కార్యాల్యాల ప్రిధిని విలీనం చేసి ప్నిభారాన్ని స్మానం చేయ్డానికి చర్యలు తీసుకోవ్డం జరిగిందని , ఇందులో భాగంగా ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట మరియు సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి



విలీనం విజయవంతం కావడంతో షాద్ నగర్ మరియు ఫారూక్ నగర్ సిద్దిపేట మరియు సిద్దిపేట (రూరల్) విలీనం చేయడం జరిగిందన్నారు.

**రేపటి నుంచి స్లాట్ బుకింగ్ అమలు**

కానున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు:

హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు, హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు సౌత్ , నారపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి, ఉప్పల్, కాప్రా, బీబీనగర్, సిద్దిపేట్, సిద్దిపేట్ రూరల్, గజ్వేల్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ ఆర్.ఓ. ఆఫీసు, జనగాం, ఘన్పూర్, నర్సంపేట, కల్వకుర్తి, నారాయణపేట, మహేశ్వరం, రంగారెడ్డి ఆర్.ఓ. ఆఫీసు, షాద్ నగర్, ఫరూక్ నగర్ , వనస్థలివురం, శేరిలింగంపల్లి.

# శాంతి, ఐక్యత సందేశం ఇచ్చిన ఆరంభ వేడుకలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 110 దేశాల నుంచి వచ్చిన అందాల తారలతో పాటు, విదేశీ అతిథులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఆతిథ్యంతో పాటు, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించింది. ప్రపంచమంతా ఈ ప్రారంభోత్సవ వేడుకలను ఆసక్తిగా తిలకించారు. దేశ విదేశాల్లో ఈ అందాల ఈవెంట్‌ను కోట్లాది మంది వీక్షించారు. మిస్ వరల్డ్ 2025 ఆరంభ వేడుకలు ప్రపంచానికి శాంతి, ఐక్యత సందేశాన్ని ఇచ్చాయి. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సురక్షితమైన, భద్రమైన నగరమని మరోసారి చాటుకుంది. ఇండియా, పాకిస్థాన్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంతంగా జరిగాయి. ప్రపంచ శాంతికి, ఐక్యతకు మిస్ వరల్డ్ పోటీలు కూడా పాటుపడతాయని నిర్వాహకులు ప్రకటించారు.

**110 దేశాల నుంచి అందాల తారలు..**

110 దేశాల నుంచి వచ్చిన అందాల తారలతో పాటు, విదేశీ అతిథులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఆతిథ్యంతో పాటు, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించింది. ప్రపంచమంతా ఈ ప్రారంభోత్సవ వేడుకలను ఆసక్తిగా తిలకించారు. దేశ విదేశాల్లో ఈ అందాల ఈవెంట్‌ను కోట్లాది మంది వీక్షించారు. దాదావు వెయ్యి మందికిపైగా వివిధ దేశాలకు చెందిన జాతీయ అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు ఈ ఈవెంట్‌ను నేరుగా, ఆన్‌లైన్ ద్వారా కవర్ చేశారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను ఈ వేడుకలు మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాయి.

**శాంతి భద్రతలకు సురక్షితమైన నగరం..**

తెలంగాణ సంస్కృఎతి సంప్రదాయాలతో పాటు భౌగోళికంగా, నైసర్గికంగా హైదరాబాద్‌లో ఉన్న పర్యావరణం విదేశీ అతిథులను అమితంగా ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృఎతి సంప్రదాయాలకు తోడు పాశ్చాత్య దేశాల కల్చర్ మేలవింపుగా ఈ కార్యక్రమం కొనసాగింది. శాంతి భద్రతలకు సురక్షితమైన నగరంగా హైదరాబాద్ మరోసారి దేశంలో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అటు ఐటీ రంగం నుంచి ఇటు అందాల సామ్రాజ్యం వరకు అన్ని రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణలను ఉన్న సానుకూల అంశాలు. ఈ అవకాశాలన్నీ నెలరోజుల మిస్ వరల్డ్ వేడుకల ద్వారా ప్రపంచ దేశాల దృాఎష్టిని ఆకర్షించనున్నాయి.

**వైభవంగా ప్రారంభ వేడుకలు..**

కాగా శనివారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్-2025 పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దాదావు రెండున్నర గంటలపాటు ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీలతో.. ఉద్యమగడ్డ తెలంగాణపై ప్రపంచ దేశాలన్నీ సాక్షాత్కరించాయి. ఆయా దేశాల జెండాలతో వారంతా కలిసి ఒకేసారి ర్యాంవుపైకి రాగా.. భారత్ తరవున మిస్ ఇండియా నందినీ గుప్తా జాతీయ జెండాతో అందరికీ అభివాదం చేశారు.

ఆ ఘట్టం ఉద్విగ్నభరితంగా సాగింది. పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. ప్రపంచ దేశాలు పాల్గొనే మిస్ వరల్డ్ పోటీల్లో భారతదేశ జెండా కనబడగానే భారత్ మాతాకీ జై అనే నినాదంతో స్టేడియం మార్మోగింది. తెలంగాణ గేయంతో ప్రారంభమైన 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ కార్యక్రమం.. జాతీయగీతం జనగణమనతోపాటు అంతకుముందు మిస్‌వరల్డ్ గీతం ఆలాపనతో ముగిశాయి. మరోవైపు అందాలబామల ప్రదర్శన మధ్యలో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, వాటి ఔన్నత్యం తదితర అంశాలతో కూడిన కొన్ని వీడియో సందేశాలను ప్రదర్శించారు.

# మా నినాదం జిత్నే ఆబాది ఉత్నే ఇస్సేదారి

**● తెలంగాణ బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉందా..? ● బీజేపీలో కీలక పదవులకు బీసీలు పనికి రారా? ● రాష్ట్రపతికి పంపించిన చట్టాన్ని ఆమోదించే బాధ్యత బీజేపీ తీసుకోవాలి ● బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడోయాత్ర సందర్భంగా జిత్నే ఆబాది ఉత్నె ఇస్సేదారి అని దేశ వ్యాప్తంగా ఉన్న సామాజిక పరిస్థితులను దృాఎష్టిలో పెట్టుకొని కుల గణన చేస్తామని మా నాయకుడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, అందులో భాగంగానే తెలంగాణలో బీసీ కుల గణన నిర్వహించామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మంత్రి పొన్నం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,సహచర కేబినెట్ మంత్రులు అంత కలిసి తెలంగాణ లో కుల గణన లో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా బీసీ కుల సర్వే చేపట్టామని తెలిపారు. బీసీ కమిషన్ వేసుకొని , బుసాని వెంకటేశ్వర రావుతో డెడికేటెడ్ కమిషన్ వేసుకొని లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో పారదర్శకంగా కుల సర్వే నిర్వహించాం. ఇప్పటికైనా బీసీ లకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయసభల్లో చేసిన చట్టాన్ని గవర్నర్ ఆమోదించి రాష్ట్రపతికి పంపించిన చట్టాన్ని ఆమోదించే బాధ్యత తెలంగాణ బీజేపీ నాయకులదే. మహారాష్ట్ర లో బీసీ కుల గణన చేస్తామని అసెంబ్లీ లో తీర్మానం చేయగానే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చారు. బీహార్ లో కుల గణన చేపట్టి ఆ నివేదిక అసెంబ్లీ లో ప్రవేశపెట్టక ముందే ఆర్జేడీ, జేడీయూ ప్రభుత్వాన్ని కూల్చేసింది. జార్ఖండ్ లో బీసీ ల రిజర్వేషన్లు పెంచుతామని అసెంబ్లీలో తీర్మానం పెట్టగానే తప్పుడు కేసులతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ను జైల్లో వేసారు.. అటువంటి చరిత్ర బీజేపీ కేంద్ర ప్రభుత్వం ది. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కు మా కుల గణన మీద అనుమానాలు ఉంటే నివృాఎతి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీరు ప్రధాని వద్ద సమయం ఇప్పిస్తారా..? ఎంతో పెద్ద బీసీ సంఘాలు మేధావుల వద్ద మేము ఏ రకంగా బీసీ కుల గణన చేపట్టామో వారికి వివరించాం.. వారందరూ కూడా ప్రభుత్వాన్ని ప్రశంసించారు.. కానీ మీరు మాత్రం కాళ్లలో కట్టిపెట్టి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రాల నుండి కేంద్రం వరకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో బీసీ లకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. బీజేపీ అధ్యక్ష పదవి,శాసన సభలో బీజేపీ ప్రతిపక్ష నాయకుడి పదవి ,మండలి లో పక్ష నాయకుడి పదవి లకు బీసీ లు పనికిరారా..? అన్ని అత్యున్నత పదవులు వేరే సామాజిక వర్గానికి కేటాయించిన బీసీ లపై మొసలి కన్నీరు కారిస్తే సమాజం అంగీకరిస్తుందా. మీరు ధరలు పెంచినా, ఉద్యోగాల్లో, సంక్షేమరంగాల్లో కోత విధిస్తున్నా ఎక్కువగా నష్టపోయేది బీసీ సామాజిక వర్గమే. వారి సంక్షేమము దృాఎష్టిలో చేతనైతే బీసీలకు ప్రయోజనాలు కల్పించాలి అంతేతప్ప.. ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని అమలు చేసే ప్రయత్నం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ కృాఎషికి గండి కొట్టొద్దు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన బిల్లును ఆమోదింపజేసి బీసీ లపై ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. బీసీ కేంద్ర విద్యా సంస్థలైన ఐఐటి, ఐఐఎం లాంటి వాటిలో కూడా బీసీ లకు రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వలది. బీసీ ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పై బీజేపీ నేత లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి. కుల గణన కు వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు వెళ్లి అఫిడవిట్ సమర్పించిన చరిత్ర బీజేపీ ది. మండల్ కమిషన్ వస్తె కమండలం తీసుకొచ్చింది బీజేపీ.. బీజేపీ అగ్రవర్ణాల వృాఎడలిస్ట్ పార్టీ. కుల గణన చేసి బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచి చేసిన చట్టం తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా మారింది. తెలంగాణ ను చూసే తప్పని పరిస్థితుల్లో కేంద్రంలో జన గణన తో పాటు కుల గణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ లో చేసిన కుల గణన చూసి దేశ వ్యాప్తంగా చేస్తున్నారు.. ఇక్కడ చేసిన కుల సర్వే ఆధారంగా పెంచిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచుతూ చేసిన చట్టాన్ని రాష్ట్ర బీజేపీ నేతలు ఆమోదింపజేసి బీసీ లకు న్యాయం చేయాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

**● నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యమేలుతుంది ● ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుంది ● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సీరియస్ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నా కాంగ్రెస్ మాత్రం తెలంగాణ ప్రజలను తప్పుడు ప్రచారంతో మభ్యపెడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ దగ్గర ఫోటోలకు పోజులిచ్చి, అదే ప్రాజెక్టుపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు ఇవ్వడం మా తపన, ఫొటోలకు పోజులివ్వడం మీ ఘనత. మీ పాలనలో ఎడారిగా మారిన తెలంగాణ నేలని మా పాలనలో సస్యశ్యామలం చేశాం. తెలంగాణకు 50 ఏళ్లపాటు కాంగ్రెస్ పాలన సాగునీటిలో అన్యాయం చేస్తే.. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగునీటి రంగంలో విజయ బావుటా ఎగరవేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞంలో ధనదాహంతో కళ్లు మూసుకుని తెలంగాణ రైతులను అన్యాయం చేశారు. ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని ఆంధ్రాకు తాకట్టుపెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందనే విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రతీ అంశంపై బీఆర్ఎస్ పాలనపై దుమ్మెత్తి పోయడం కాదు.. మిగిలిపోయిన ప్రాజెక్టు పనులను ఇప్పటికైనా చిత్తశుద్ధితో వూర్తి చేయాలని నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరుతున్నా. నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యమేలుతుంది. ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుంది. అబద్ధాలే ఆధారంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది. నిజం మౌనంగా ఉంటే, అసత్యమే నిజమని నమ్మే పరిస్థితి ఏర్పడుతుంది. కావున కాంగ్రెస్ చెబుతున్న ప్రతి అబద్ధానికి ఆధారాలతో సహా నిజాన్ని ప్రజల ముందుంచడం బాధ్యతగా భావిస్తున్నాం. 2018 అక్టోబర్ 30న డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి అందజేసింది. 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే 113.795 టీఎంసీల నీళ్లు ప్రతిపాదిత సీతారామ ప్రాజెక్టుకు అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ హైడ్రాలజీ విభాగం నిర్ధారించింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 70.4టీఎంసీల నీటిని వినియోగించి 6.74లక్షల ఎకరాలకు సాగు నీటిని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఇవ్వొచ్చని, తాగునీటితోపాటు పారిశ్రామిక అవసరాలకు వాడుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం 2021లోనే నిర్ధారించింది. ఇంత స్పష్టంగా సెంట్రల్ వాటర్ కమిషన్, హైడ్రాలజీ అనుమతులు ఉన్న సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింవులు జరగలేదని, ప్రాజెక్టుకు అనుమతులు లేవని మాట్లాడడం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధవు ప్రచారాలకు పరాకాష్ట. రాష్ట్ర ప్రయోజనాలను తమ సొంత రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే కాంగ్రెస్ నాయకులు.. బీఆర్ఎస్ పార్టీ గురించి, కేసీఆర్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం. కృాఎష్ణా నదిలో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను వూర్తిగా వినియోగించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆంధ్ర పాలకులు గోదావరిలో నీటి దోపిడీకి పాల్పడుతుంటే, అడ్డుకునే సత్తా కాంగ్రెస్‌కు లేదు. ఏడాదిన్నర పాలనలో కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేని, ఒక్క ప్రాజెక్టు వూర్తి చేయలేని కాంగ్రెస్ నేతలు.. బీఆర్ఎస్ సాధించిన సాగునీటి విజయాలను తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నీటి దోపిడీని అడ్డుకోకుండా పదవుల కోసం పెదవులు మూసుకున్న హస్తం నేతలు, ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని అప్పనంగా కిందకు వదులుతూ రాష్ట్ర ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారు. అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుందనే భ్రమలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చేసిన అన్యాయాలు మరిచిపోయారా?. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ వంటి



ప్రాజెక్టులు తెలంగాణకు నష్టం కలిగించి ఆంధ్రాకు లాభం చేకూర్చేలా చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే కాదా?. ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ హెడ్ వర్క్ ఆంధ్రాలో పెట్టి, శాశ్వతంగా తాళం వేసింది మీరే కదా?. రాజీవ్ సాగర్ పైప్‌లైన్ కిన్నెరసాని వన్యప్రాణి కేంద్రం గుండా వేసి అనుమతులు రాకుండా చేసింది మీరు కాదా?. కృాఎష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగాని తనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరవు వచ్చింది. రైతులను ఆదుకునేందుకు గోదావరి జలాలే ఏకైక మార్గమని ముందుగానే గ్రహించిన కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని రూపొందించారు. మీరు సృాఎష్టించిన అంతర్రాష్ట్ర సమస్యలు, అటవీ అనుమతుల ఇబ్బందులను అధిగమించేందుకు కేసీఆర్ సమీకృాఎత సీతారామ ప్రాజెక్టును రూపకల్పన చేశారు అని తెలియజేశారు.

## ఆపరేషన్ సిందూర్ విక్రమ్ మిస్రీపై ట్రోలింగ్‌ను ఖండించిన ఒవైసీ



భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌ను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఈ పరిణామాలపై ప్రభుత్వ అధికార ప్రతినిధిగా వ్యవహరించిన మిస్రీపై కొందరు విమర్శలకు దిగారు. ఈ తరుణంలో ఆయనకు పలువురు రాజకీయ నాయకుల నుంచి మద్దతు లభిస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విక్రమ్ మిస్రీ ప్రభుత్వ వైఖరిని సమర్థవంతంగా ప్రపంచానికి తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై వస్తున్న ట్రోలింగ్‌ను ఉద్దేశిస్తూ అసదుద్దీన్ ఒవైసీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. విక్రమ్ మిస్రీ ఎంతో నిబద్ధతగల, నిజాయతీపరుడైన, కష్టపడి పనిచేసే దౌత్యవేత్త. మన దేశం కోసం ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారు. మన ప్రభుత్వ ఉద్యోగులు కార్యనిర్వాహక వర్గం ఆదేశాల మేరకు పనిచేస్తారనేది గుర్తుంచుకోవాలి.

## ఈటల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: ఈటెల రాజేందర్, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈటెల మర్యాదస్తుడు అనుకున్నాం.. కానీ, ఆయనకు మతి తప్పిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలంటే మీ అధిష్టానాన్ని కాక పట్టుకో.. కానీ మా ముఖ్యమంత్రిని బూతులు తిడితే పదవి వస్తుందనుకోవడం నీ అవివేకానికి నిదర్శమని ఆయన అన్నారు. ఇంత కాలం రాజకీయాల్లో ఉండి చివరకు ఈ స్థితికి వస్తావని మేం అనుకోలేదని, ఈటెల రాజేందర్ ముందు నీ పిచ్చి వాగుడు కట్టి పెట్టి.. ఈ పిచ్చి ప్రేలాపనలు ఆవు అని అన్నారు. శాడిస్ట్, సైకో అని మాట్లాడావు.. మాకు అంతకు మించిన మాటలు కూడా వచ్చు.. అది గుర్తు పెట్టుకో అని అన్నారు. 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉండి నా కొడకా అన్న పదాలు వాడుతున్నవంటే నీ మానసిక స్థితి అర్థమవుతూనే ఉందని, నీ నీచ రాజకీయం కోసం మా ముఖ్యమంత్రి పైన దిగజారుడు భాష ఉపయోగిస్తే మాత్రం సహించమని ఆయన అన్నారు. మీరు నీచ భాష ఆపకపోతే మేం అంతకు మించిన భాషను వాడాల్సి వస్తోందని ఆయన అన్నారు.

## పహల్గామ్ దాడి తర్వాత ఉద్రిక్తతలు



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై కౌంటర్ దాడులకు దిగింది. అనంతరం పాకిస్తాన్ ప్రత్యక్షంగా భారత్‌పై దాడికి దిగడంతో, ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ఉద్రిక్త వాతావరణాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం వల్ల కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా సాంత్వనకు తీసుకువచ్చారు. ప్రస్తుతం రెండు దేశాల సరిహద్దుల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ, రాష్ట్ర రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర సైనికులకు నా హృాఎదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. దేశాన్ని ధైర్యంగా కాపాడిన సాయుధ దళాలకు అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. అయితే ఈ కాల్పుల విరమణ ఫలితంగా భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి నెలకొంటే, అందరికీ మంచిదే అని అభిప్రాయపడిన ఆమె, ఇది అమెరికా జోక్యం వల్ల సాధించబడినదైతే, భారత్ అత్యంత జాగ్రత్తగా ముందుకు సాగాలి. ఈ పరిస్థితులన్నింటిని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి అని కవిత కోరారు. కవితతో పాటు కాంగ్రెస్ నేతలు కూడా ఈ అంశంపై పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు

## జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయి చర్చ జరగాలి

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః వివిధ రాష్ట్రాలలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) , రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రాల వారీగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలని, తద్వారా దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పిలువునిచ్చారు. ఆదివారం బెంగుళూర్ లో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఐఎఫ్ డబ్ల్యూజే) దక్షిణ ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్టు సంఘాల సమావేశంలో మామిడి సోమయ్య ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో సహా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఫలితంగా దాదావు అన్ని రాష్ట్రాలలో 80 శాతం మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణతో సహా చాలా రాష్ట్రాలలో జర్నలిస్టులకు కనీస రక్షణ కరువైందని, జర్నలిస్టులకు రక్షణ, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఆరోగ్య భద్రత లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు వంటి చిన్న చిన్న సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా వివిధ జర్నలిస్టు సంఘాల ఐక్య కూటమితో ఛలో ఢిల్లీ ఆందోళనకు సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలువునిచ్చారు. ఐఎఫ్ డబ్ల్యూజే దక్షిణాది ప్రాంత కన్వీనర్ కె.శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వులిపలువుల ఆనందం, బండి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కేరళ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులు విజయ్ కుమార్, కృాఎష్ణన్, చెక్కుట్టి, భూపతి(తమిళ నాడు), ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

DBS

### వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.

పూర్తి రుణ మొత్తాన్ని **19.05.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **19.05.2025**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 96734669 | ఫరీద్ కొండ | MACHILIPATNAM | 6.35 | 6.30 |
| 48232528 | షేక్ బడేమియా | NANDIGAMA | 9.50 | 7.50 |
| 75431003 | ధనేకుల నాగ మల్లేశ్వర రావు | TADEPALLE | 27.00 | 26.60 |
| 75431128 | నర్రా వివేకానంద | TADEPALLE | 24.50 | 23.30 |
| 75433615 | వెంకట వివ మల్లేశ్వర రావు తన్నీరు | TADEPALLE | 33.70 | 31.70 |
| 79532999 | సోమిశెట్టి హరి బాబు | VIJAYAWADA | 32.40 | 31.40 |

తేదీ : 08.05.2025
స్థలం : చెన్నై

అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

సోమవారం 12 మే 2025

4

suryaeditpage@gmail.com

## ఆ పెద్దమనిషి



వీధిలో గొడవలకు
వైట్ హౌస్ హడావిడి
పిలవని పేరంటానికి ట్రంప్,
పీటపట్టుకు ఎవర్ రెడీ
పోట్లాడు ఇద్దరూ పొమ్మంటే,
మధ్యలోకి వద్దంటే,
పెద్దన్న కు నామోషీ
ఆదికి ముందు తీర్పులిచ్చి
పోరు తీర్చానని
బీరాలు పోతాడు ఆ పెద్దమనిషి.

**( వార్త : ఇండియా పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ వారిద్దరికంటే ముందుగా ప్రకటించిన ట్రంప్)**

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**

## అమ్మలకు అక్షరాంజిలి



అంతర్జాతీయ మాతృదినోత్సవం
అందరి మదిలో ఆరాధనోత్సవం
అమ్మ అనే పలుకుతోనే అక్షరాభ్యాసం
అభ్యసిస్తేనే అవుతుంది అద్భుత ఉపన్యాసం
అలకలు లేని ఆప్యాయతకు అమ్మే ఆదర్శం
అందుకే అమ్మా అంటూ
ప్రతి బాధలో తలుస్తాం
అమ్మలేని ప్రతి కుటుంబం అంతా అస్తవ్యస్థం
అందుకే అమ్మను ఆరోగ్యంగా
ఉంచటం అత్యవసరం
అమ్మచేతివంటలు
ప్రతియింటా తొలి ఆహారపాఠ్యాంశం
ఆహా ఏమిరుచి అంటూ
గుర్తుంచుకునే పాకశాస్త్రం
అమ్మగురించి
ఏమి వ్రాసినా అవుతుంది అద్భుతగ్రంథం
అందుకే అనుక్షణం
అమ్మమాటను గౌరవిద్దాం.

**ఎ.సి.నాథ్.**
**9290434551**

## జై భారత్....జై జై భారత్



ఈ గడ్డ కన్నెర్ర చేస్తే
ఉగ్రవాదం ఉప్పుపాతరే
ఈ ఆకాశం గొంతు సవరిస్తే
ముష్కరులు మట్టి కరవాల్సిందే
ఈ సహనానికి కోపం వస్తే
సరిహద్దులు చెరిగిపోతాయి
ఈ శాంతికి భంగం వాటిల్లేతే
శత్రుపక్షం సర్వనాశనం కావాల్సిందే.
ఈ జవాను అడుగు కదిలితే
ఆ చప్పుడుకు గుండెలు పగలాల్సిందే.
ఈ జెండా యుద్ధాన్ని ప్రకటిస్తే
దేశ ముఖచిత్రం మారినట్లే .

**... చందలూరి నారాయణరావు**
**9704437247**

## ఎక్కడిదో! ఈ ప్రేమ



సృష్టిలో ప్రతి జీవి అడగకుండా
ఆ దైవం అందించే అరుదైన వరం ఎక్కడిదో!
ప్రతి మనిషి పుట్టుకకు కారణమయ్యే
మరో లోకం ఎక్కడిదో!
మన మాటలను సహనంగా
వినేంత విజ్ఞాత ఎక్కడిదో!
తనకు తన కంటే మనమే
ఎక్కువనేంత ప్రేమ ఎక్కడిదో!
అల్లరి ఆపడానికి బూచోడిని
పిలిచే ధైర్యం ఎక్కడిదో!
నాన్న కోసం కుటుంబాన్ని
దాటి వచ్చే తెగింపు ఎక్కడిదో!
ముద్ద ముద్దకు ఓ కొత్త కథ
చెప్పేంత పాండిత్యం ఎక్కడిదో!
మన అందరి అవసరాలను మోసే
అంత బలం ఎక్కడిదో!
అలుపు రాకుండా రోజంతా
పని చేసే ఓపిక ఎక్కడిదో!
లెక్కలేనన్ని మన తప్పులను
క్షమించేంతటి కరుణ ఎక్కడిదో!
జీవితంలో ఓడిన ప్రతి సారి
ఆత్మవిశ్వాసాన్ని గుర్తుచేసే
బలమైన బంధం ఎక్కడిదో!
తన ప్రాణం ఉన్నంతవరకు
కంటికిరెప్పలా కాపాడుకునే ఔదార్యం ఎక్కడిదో!
జీవిత ప్రయాణంలో
సాధించిన విజయాలను నిస్వార్థంగా
ెలుగెత్తి చాటే అంతులేని అభిమానం ఎక్కడిదో!
తన జీవితాన్ని సర్వస్వం
అంకితం చేసే త్యాగం ఎక్కడిదో!
భూమి మీద అడుగుపెట్టిన ప్రతి జీవికి తొలి
బడిగా మారిన అద్భుతం ఎక్కడిదో!
పురిటి నొప్పుల్లో ఎముకలు విరిగే నొప్పి బాధను
సైతం భరించే మౌనం ఎక్కడిదో!
నవమాసాలు ఎంతో జాగ్రత్తగా
కాలాన్ని ముందుకు సాగించిన
ఆ గొప్ప ప్రయాణం ఎక్కడిదో!
ఎన్నో మంచి విషయాలను మనకు అర్థమయ్యేలా
చెప్పే ప్రేమానుబంధం ఎక్కడిదో!
ఆవేశాన్ని అర్థం చేసుకుని
శాంతింపచేసే అమృత రూపం ఎక్కడిదో!
బాధలో భరోసానించే అంతులేని స్థైర్యం ఎక్కడిదో!
ఎక్కడిదో కాదు?
ఈ ప్రపంచాన్ని ప్రేమతో మైమరిపించే మధురమైన
అనంతమైన అమ్మ ప్రేమ ఒక్కటే

**వంశీకృష్ణ గౌడ్.బండి**
**9550837962**

## పుస్తకాల తోటలో (38) డా: అమ్మిన @ 77298 83223



తెలుగు సాహితీ గుమ్మంగా పేరు పొందిన ఖమ్మం సాహితీ వికాసంలో కూడా ముందుండి వర్ధమాన రచయితలకు చక్కని మార్గదర్శనం చేస్తూ భావి రచయితలను తయారు చేసే కర్మాగారంగా వాసికెక్కింది. ఇటీవల విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీస్తూ వారితో రచనలు చేయిస్తున్న విద్యాల యాలు అధ్యాపకులు తెలుగు సాహిత్యానికి ఆదర్శంగా నిలుస్తున్న తరుణంలో.. సాహితీ సంస్థలు సైతం ఆదిశగా అడుగులు వేయడం ఆనందదాయకం, అందులో భాగంగానే ఖమ్మం కు చెందిన వికాస వేదిక సాహిత్య సాంస్కృతిక సేవా సమాఖ్య "మారాకుల సవ్వడి" అనే పేరుతో బాల కవుల కవితా సంకలనం ప్రచురించారు. దీనిలో ఇంటర్ నుండి ఆరవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వ్రాసిన 53 కవితలు చదవవచ్చు, ప్రముఖ కవి సాధనాల వేంకటస్వామి నాయుడు ప్రధాన సంపాదకత్వంలో యడవల్లి శైలజ సంకలన కర్తగా ఉండి ఈ బాల కవితా సంకలనం ఆవిష్కరించబడింది. ఈ చిన్నారుల చిట్టి కలాలు స్పృశించని సామాజిక అంశం లేదు చక్కని వస్తువుతో పాటు ఎంచక్కని శైలితో ఔరా...! అనిపించే చందంగా ఈ కవన సుమాలు వెల్లి విరిసి పాఠకులకు మధురానుభూతిని అందిస్తాయి.

ఆరవ తరగతి విద్యార్థిని "సానియ" రాసిన "ఓ కుటుంబమా!" అనే చిరు కవిత లో మనిషి కృతజ్ఞతా భావాన్ని ముచ్చటగా ఆవిష్కరిం చింది. మనిషి చెంత ఉన్నప్పటి మమకారం కన్నా ఆ మనిషి దూరం అయ్యాక కలిగే వెలితి గురించిన నిజమైన అనుభూతి సత్యాన్ని "తోబుట్టువు" కవితలో ఏడవ తరగతి విద్యార్థి గోపీచంద్ ఎంత హృద్యంగా చెప్పాడో తెలియాలి అంటే ఆ కవిత తప్పక చదివి ఆస్వాదిం చాల్సిందే మరి. అందమైన ప్రకృతిలోని సోయగా లను మరెంతో అందంగా ఆవిష్కరిస్తూ సహజ సిద్ధమైన మన గొప్ప ప్రకృతి వెలలేనిది అంటూనే.... అమూల్యమైన అందాల ప్రకృతిని అందరం కాపాడు కోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ హెచ్చరికను సైతం చేసింది పదవ తరగతి పాప "గుడిసె భవ్య" "మనమే కారణం" కవిత ద్వారా, అమ్మ అందరికి మార్గదర్శి అన్న విషయం అక్షర సత్యమే...! కానీ అమ్మ గొప్ప మనసుని మరో కోణం నుంచి మరింత గొప్పగా ఆవిష్కరిస్తూ పాత వస్తువుకు కొత్త శైలిలో ఎలాంటి నవ్య కవనం ఆవిష్కరించవచ్చు నో చూపించింది ఇంటర్ విద్యార్థిని "తిరునగరి సంధ్య" తన "చైతన్య దీపిక" కవితా సుమం ద్వారా... నగరంలోని ఉరుకులా టలు పల్లెల్లోని ఆప్యాయతలు గురించి విడమర్చి పోల్చి చెబుతూ.."నగరమంతా పైసలమయం/ నగరమంతా ఒంటరితనం/ నగరమంతా ఏకైక జీవనం/ అందుకే నగరం కావాలి నా పల్లె/ మమతలకు నిలయం" అంటూ నగర జీవితం పైగల తన ధర్మాగ్రహాన్ని హృద్యంగా ఆవేదనా పూరితంగా ఆవిష్కరించాడు ఏడవ తరగతి చిన్నారి కె . సాయిహర్విన్, ఇంకా అబ్దుల్ కలాం, క్రికెట్, చాటింగ్, రైతన్న, బాల్యం చిన్న బోయింది, వాగు పాగు, మణికొండ వీరుడా, మొదలైన ఆసక్తికరమైన శీర్షికలతో సకల సామాజిక ప్రకృతి భరిత మానవ సంబంధాలను ఈ చిన్నారులు అందమైన కవితా సుమాలుగా అక్షర బద్ధం చేసి అందించారు ఈ బంగారు భవిత గల ఖమ్మం చిట్టి కలం వీరులు.

ఈ కవితా సవ్వడి ప్రతి విద్యార్థి విధిగా చదవాల్సిన మంచి పుస్తకాలలో మేలైన పుస్తకం.

మారాకుల సవ్వడి (ఖమ్మం బాల కవుల కవితా సంకలనం) పేజీలు: 63, వెల: అమూల్యం, ప్రతులకు: తిరునగరి శ్రీనివాసరావు, సెల్:93941 71299.

# దేవాసుర యుద్ధం, శ్రీమన్నారాయణ కవచం





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

కశ్యప ప్రజాపతి భార్య అదితి కన్న పన్నెండు మంది ఆదిత్యులలో త్వష్ట ఒకరు. ఆ త్వష్టకు, దైత్యుల చెల్లెలైన రచనకు, అధిక బలాఢ్యుడైన విశ్వరూపుడు జన్మించాడు. ఒకప్పుడు దేవతలు బృహస్పతిని అవమానిస్తే అతడు కోపంతో వెళ్లిపోయాడు. అప్పటి నుండి దేవతలు విశ్వరూపుడిని తమ ఆచార్యుడుగా వరించారు. దేవతల మీద బృహస్పతికి కోపం రావడానికి, ఆ కారణంగా దేవతలకు ఆపద వాటిల్లడానికి కారణం వున్నది. ఒకనాడు ఇంద్రుడు ముక్కోటి దేవతలతో కొలువుతీరి వున్నప్పుడు, అప్సరసలు పాడుతు-ఆడుతుండగా సమస్త దేవతాగణానికి గురువైన బృహస్పతి అక్కడికి వచ్చాడు. సన్మార్గాన్ని అతిక్రమించిన ఇంద్రుడు దేవగురువును చూసికూడా తన సింహాసనం మీదనుండి లేవలేదు. ఆయనకు స్వాగతం చెప్పలేదు. కనీసం కూర్చోమని కూడా అనలేదు. బృహస్పతి స్పందించకుండా వెనుతిరిగి తన నివాసానికి వెళ్లిపోయాడు. తను చేసిన పనికి ఆ తరువాత ఇంద్రుడు ఎంతగానో చింతించాడు. ఆయన్ను ప్రసన్నం చేసుకోవాలని గురువుగారింటికి బయల్దేరి వెళ్లాడు. ఇది గమనించిన బృహస్పతి ఆధ్యాత్మ మాయద్వారా అదృశ్యుడై పోయాడు. బృహస్పతి జాడ కనుక్కోలేక ఇంద్రుడు అలజడి చెందాడు. ఇది తెలుసుకున్న రాక్షసులు వారి గురువు శుక్రాచార్యుడి సలహామేరకు దేవతలమీద యుద్ధానికి బయల్దేరారు.

శుక్రాచార్యుల మంత్ర కళా విశేషం వల్ల రాక్షసులు అస్త్రప్రయోగం చేసేసరికి దేవతా సమూహం బాణసమూహానికి నిలువలేక పారిపోయారు. యుద్ధం చాలించి, భయంతో బ్రహ్మ దగ్గరకు పరుగెత్తారు. బ్రహ్మ వారిని ఒకవైపు అనునయిస్తూనే, మరోవైపు వారు బృహస్పతి ఎడల ప్రవర్తించిన తీరుకు మందలించాడు. బృహస్పతిని అధికార మదంతో దూరం చేసుకున్నారని, గురుద్రోహం చేసారని, ఆ దోషానికి ఫలం అనుభవిస్తున్నారని, ప్రస్తుతానికి విశ్వరూపుడిని ఆరాధించమని, అలా చేస్తే వారి కోరిక నెరవేరుతుందని చెప్పాడు. దేవతలు విశ్వరూపుడి దగ్గరకు వెళ్లారు. శత్రుభయాన్ని పోగొట్టి ఆయన తపోమహిమ ద్వారా తమను కాపాడమని దేవతలు విశ్వరూపుడిని ప్రార్థించారు. బ్రహ్మనిష్ఠుడైన ఆయన్ను ఆచార్యుడిగా వరిస్తున్నామని, దేవతలకు పౌరోహిత్యం చెయ్యమని అడిగారు. విశ్వరూపుడు దేవతలను ఊరడించి గురుభావాన్ని స్వీకరించాడు. ఏ విద్యద్వారా ఇంద్రుడు రాక్షసులను అంతం చేయకలడో, ఆవిద్యను, విష్ణుమాయా తత్త్వాన్ని విశ్వరూపుడు ఇంద్రుడికి చెప్పాడు.

శ్రేష్టమైన శ్రీమన్నారాయణ కవచాన్ని, భీకరమైన శత్రువుల నుండి రక్షించే వజ్రకవచాన్ని, తనను ఆశ్రయించిన వారిని రక్షించి మేలుకూర్చే కవచాన్ని దేవేంద్రుడికి విశ్వరూపుడు బోధించాడు. విశ్వరూపుడు ఇంద్రుడికి తెలియచేసిన నారాయణ కవచం విజయాన్ని చేకూరుస్తుంది. ఊహకు అందని ప్రభావం దానికుంది. మహాఫలవంతమైనది, గోప్యమైనది, హరి మాయా విశేషంతో కూడినది. ఏకాగ్ర చిత్తంతో దాన్ని వినమనీ, మొట్టమొదట కాళ్లు చేతులు కడుక్కోవాలనీ, తరువాత ఉత్తర ముఖంగా ఆసనం మీద కూర్చోవాలనీ, అంగన్యాస-కరన్యాస పూర్వకంగా ఈ నారాయణ కవచాన్ని ప్రయోగించాలనీ విశ్వరూపుడు చెప్పాడు. ఇంకా ఇలా చెప్పాడు ఆయన ఇంద్రుడితో:

"నారాయణ కవచాన్ని కూర్చి 'ఓం నమో నారాయణాయ' అనే ప్రణవంతో కూడిన ఎనిమిది అక్షరాలను, పాదాలు, జానువులు, ఊరువులు, ఉదరం, హృదయం, వక్షఃస్థలం, ముఖం, శిరస్సు అనే అష్టాంగాలమీద విన్యాసం చెయ్యాలి. తరువాత 'ఓం నమో భగవతే వాసు దేవాయ' అనే ద్వాదశాక్షర మంత్రంతో కరన్యాసం చెయ్యాలి. అంటే, మంత్రంలోని పన్నెండు అక్షరాలతో రెండు చేతుల వేళ్ల కణుపులలో న్యాసం చేయాలి. తరువాత 'ఓం విష్ణవే నమః' అనే మంత్రాన్ని గ్రహించి, హృదయంలో 'ఓం' కారాన్ని, శిఖలో 'ఐ' కారాన్ని, నేత్రాలలో 'వే' కారాన్ని న్యాసం చేయాలి. 'న' కారాన్నిసరవ సంధుల లోను, అస్త్రముద్రతో 'మ' కారాన్ని ఉంచి, మంత్రమూర్తి కావాలి. ఆ తరు వాత 'అస్త్రాయ ఫట్' అనే మంత్రంతో దిగ్బంధనం చేసి పరమేశ్వరుడిని తన మనస్సులో ధ్యానిస్తే విద్యామూర్తి తపోమూర్తి అవుతాడు. ఆ మంత్రరాజాన్ని పఠిస్తూ ఇలా చెప్పాలి".

"శ్రీమహావిష్ణువు కృపతో నన్ను రక్షించు గాకబీ మత్స్యావతార మూర్తి నన్ను సదా రక్షించు గాకబీ అప్రమేయుడైన శ్రీ నృసింహస్వామి నన్ను రక్షించు గాకబీ ఆదివరాహమూర్తి నన్ను రక్షించు గాకబీ పరశురాముడు నన్ను రక్షించు గాకబీ రావణకుంభకర్ణాది వీరులను మట్టుబెట్టి, విభీషణుడిని లంకాధిపతిగా చేసిన శ్రీరామచంద్రుడు నన్ను రక్షించు గాకబీ నారాయణుడు, దత్తాత్రేయుడు, కపిల మహర్షి, సనత్కుమారుడు, శ్రీ హయగ్రీవమూర్తి, నారద మహర్షి నన్ను రక్షించుదురు గాకబీ కూర్మ మూ ర్తి, ధన్వంతరి, ఋషభుడు, అగ్నిదేవుడు, బలభద్రుడు, యముడు, ఆదిశేషువు, ద్వైపాయన మహర్షి, బుద్ధదేవుడు, కల్కి నన్ను రక్షింతురు గాకబీ ధర్మరక్షణపరుడైన శ్రీమన్నారాయణుడు నన్ను రక్షించు గాక!".

## శ్రీ మహాభాగవత కథ-35

"కేశవుడు, గోవిందుడు, నారాయణుడు, విష్ణువు, మధుసూధనుడు, త్రివిక్రముడు, వామనుడు, హృషీకేశుడు, పద్మనాభుడు, శ్రీవత్సధాముడు, సర్వేశ్వరుడు, జనార్ధనుడు, విశ్వేశ్వరుడు, కాలమూర్తి అనే నామరూపాలున్న భగవంతుడు నన్ను రక్షించు గాక!బీ సుదర్శన చక్రమా! శత్రు సైన్యాలను దగ్ధం చెయ్యి!బీ గదాదండమా! దుష్ట శక్తులను చూర్ణం చేయి!బీ పాంచజన్యమా! భీకరమైన నాదం చెయ్యి!బీ నందకమనే ఖడ్గమా! శత్రువులను ఖండించి చెండాడు!బీ చర్మాయుధమా! వెలుగును వ్యాపింప చేసి శత్రువులను అంధకారంలో పడెయ్యి!బీ భగవంతుడి రూపం, నామం, వాహనం, దివ్యాయుధం నన్ను రక్షించు గాక!బీ గరుత్మంతుడు నన్ను రక్షించు గాకబీ శ్రీహరి నామ రూప వాహన దివ్యాయుధ పారిషదులు నన్ను రక్షించు గాకబీ శేషడు ఉపద్రవాలను నాశనం చేయు గాకబీ లక్ష్మీనారాయణుడు నన్ను రక్షించు గాకబీ ఆ పరమేశ్వరుడు నన్ను రక్షించు గాక".

ఈ విధంగా నారాయణ కవచాన్ని, దాని ప్రభావాన్ని తెలుసుకున్న ఇంద్రుడు, దాన్ని ధ్యానం చేసి శత్రువులను జయించాడు. తరువాత ఇంద్రుడు విశ్వరూపుడి వల్ల నేర్చుకున్న ఐశ్వర్యకరమైన విద్యతో ముల్లోకాలకు ప్రభువై సకల భోగభాగ్యాలను అనుభవించాడు.

ఇదిలా వుండగా, విశ్వరూపుడికి అరుదైన తలలు మూడున్నాయి. మొదటిది సురాపానం చేస్తుంది. రెండవది సోమపానం చేస్తుంది. మూడోది అన్నాన్ని తింటుంది. దేవతలతో విశ్వరూపుడు కలిసి-మెలిసి వుంటూ, వారి యజ్ఞభాగాలు స్వీకరిస్తూనే ఒక దుష్కర్మ చేశాడు. రాక్షసుల ఇంటి ఆడపడుచైన తన తల్లి రచన మీద వున్న అభిమానంతో, దేవతలకు తెలియకుండా యజ్ఞభాగాన్ని అసురులకు ఇవ్వడం ప్రారంభించాడు. ఇది తెలుసుకున్న ఇంద్రుడు విశ్వరూపుడి మూడు తలలను ఖండించాడు. ఇలా చేసే సరికి మూడు తలల్లో సోమపానం చేసే శిరస్సు కౌజు పిట్టగా మారిపోయింది. సురాపానం చేసే శిరస్సు పిచ్చుకగా, అన్నం తినే శిరస్సు తీతువు పిట్టగా మారిపోయాయి. బ్రహ్మహత్యా పాతకం మూడు పక్షి రూపాలుగా వచ్చి ఇంద్రుడిని కమ్ముకున్నాయి. ఇంద్రుడు ఆదోషాన్ని ఒక్క సంవత్సర కాలం అనుభవించాడు. ఆ తరువాత ఆ పాపాలను వదిలించుకోవడానికి భూమిని, జలాన్ని, వృక్షాలను, స్త్రీలను ప్రార్థించి వారు కోరిన వరాలు ఇవ్వగా ఆ నలుగురు ఇంద్రుడి పాప భాగాలను పంచుకున్నారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

"నేటి బాలలే రేపటి పౌరులు" అంటారు. బాల్య దశలోనే విద్యార్థులను మంచి వైపుకు మళ్లించినట్లయితే, భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగినటువంటి భావి భారత పౌరులుగా ఎదుగుతారు. ఈ దశలోనే విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించి, చెడు వైపు ఆకర్షితులు కాకుండా వారిలో నీతి, మంచి విలువలతో కూడిన అంశాలను వారి మనసుల్లోకి చొప్పించినట్లయితే మంచి వాళ్ళుగా ఎదుగుతారనేది వాస్తవం.

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలుగా ఉన్నప్పుడు పిల్లలకు పెద్దవాళ్ళు నీతి కథలు బాలగేయాలు , భాగవత, భారత కథల లాంటివి చెప్పి ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు .ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అయిపోయాయి. పిల్లలకు మంచి, చెడులతో కూడిన సాహిత్యాన్ని అందించేవారు కరువయ్యారు. ఇలాంటి సందర్భంలో ఆ బాధ్యతను బాల సాహిత్యకారులు తమ భుజాలపైన మోస్తున్నారు అనేది నిజం నిజం.

పాఠశాలలో విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకతను గుర్తించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తేవడంలో తెలుగు భాషా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు . వారు అభినందనీయులు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ కథలు చెప్పుతూ వారి చేత కథలు చెప్పిస్తూ కథలు రాయించడంలో ముందు వరుసలో ఉంటారు ఉండ్రాళ్ల రాజేశం గారు. తెలుగు భాషోపాధ్యాయుడిగా, బాల సాహిత్య కారుడిగా విద్యార్థులలో ఉన్న ప్రతిభకు పదును పెట్టి, వారిలో సృజనాత్మకతను వెలికి తీస్తున్నటువంటి వారిలో ఉండ్రాళ్ల రాజేశం గారు ముందు వరసలో ఉంటారు. జాతీయ సాహిత్య పరిషత్ సిద్దిపేట జిల్లా లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ, ఎన్నో సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ కథల మామయ్య గారు సుపరిచితులు. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాషోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ విద్యార్థుల చేత కథలు రాయిస్తున్నారు.మరో భాషోపాధ్యాయులు అశోక్ గారు సహాయ కారిగా ఉండడం విశేషం. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ గారి ప్రోత్సాహంతో "హవేళి ఘనపూర్ అమృత గుళికలు" బాలల కథ సంకలనాన్ని

## హవేళీ ఘణపూర్ బడిపిల్లల "అమృత గుళికలు"





ప్రచురించడం అభినందనీయం.

"మనిషి ఆలోచనలు ఎప్పటికైనా మంచి మార్గం వైపు నడిపిస్తాయి" అనే చక్కటి నీతితో కూడిన కథ "చిన్న చూపు". ఇందులో తండ్రి సోమేశ్, కొడుకు రాకేష్ ల పాత్ర ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని తొమ్మిదవ తరగతి చదువుతున్న సన తబస్సుమ్ అందించడం చాలా బాగుంది. ఈ సందర్భంగా అభినందనలు.

ఎస్ .రేణుక రాసిన మరో చక్కటి కథ"స్నేహం" సమయస్ఫూర్తితో సమస్యలు పరిష్కారమవుతాయి అనే విషయాన్ని కృష్ణవేణి, రాధ, సింధు పాత్రల ద్వారా నేటి కాలపు విద్యార్థులకు చక్కటి స్ఫూర్తిని నింపే కథ.

"చక్కటి ఆలోచనతో సమస్య పరిష్కరించుకోవచ్చు" అనే అంశాన్ని "చెప్యాల స్నిగ్ధ ఏడవ తరగతి చిన్నారి రాసిన "ఆలోచన" కథ ద్వారా మంచి విషయాన్ని అందించడం అభినందనీయం.

ఇంకా మంచి దారి చూపించే వారి సలహా ఎప్పుడు పాటించాలంటూ కందుల సహర్షిని 9వ తరగతి చదువుతున్న చిన్నారిని" సలహా" కథలో తెలియజేసే ప్రయత్నం చేసింది. అశోక్ మాష్టారు సలహా సంపత్ జీవితాన్ని మార్చడం చాలా బాగుంది.మనం ఏ పని చేసిన శ్రద్ధ పెట్టి చేసినట్లైతే విజయం సాధిస్తామననే నీతి కథ " నమ్మకం" చెప్యాల శరణ్య ఈ కథను చక్కగా తీర్చిదిద్దింది.

ఇంకా "నీటిని వృధా చేయవద్దు" అనే అంశాన్ని తెలియజేస్తూ మూగ అక్షయ చక్కటి కవితను కూడా అందించడం కూడా చక్కటి సందేశం. ఓటు విలువైన తెలియజేసే చక్కటి కవిత్వాన్ని 10వ తరగతి చదువుతున్న గంగోత్రి "ఆత్మ సాక్షిగా ఓటేయాలనే" కవిత ద్వారా ప్రజలకు చక్కటి సందేశాన్ని ఇచ్చింది.

ఇంకా ఏడవ తరగతి చదివే బర్ల నవదీప్ క్షరం కానిది అక్షరం అంటూ తన కవిత్వాన్ని "అక్షరం" లో వివరించాడు.

హవేళి ఘనపూర్ అమృత గుళికలు లో ప్రతి కథ మరియు కవితలు ఆణిముత్యాలుగా చెప్పవచ్చు . చక్కటి సృజనాత్మకత ఉన్నటువంటి విద్యార్థులను బాల కవులుగా తీర్చిదిద్దటంలో భాషోధ్యాయులు ముందుండడం అభినందనీయం. వారికి కృతజ్ఞతలు. ఈ పుస్తకానికి ఉడతా భక్తిగా ద్రవ్య సహాయం చేయడములో ముందుకొచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ గారికి సాహిత్యం పట్ల మక్కువ తెలియజేస్తుంది . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు సంపాదకులైన ఉండ్రాళ్ళ రాజేశం గారికి అభినందనలు. ఇలాంటి కథలు మరెన్నో విద్యార్థుల కలం నుండి జాలువారాలని కోరుకుందాం.

పుస్తకముఖ చిత్రం అందంగా ఆకర్షణీయంగా పాఠశాల రూపురేరూపురేఖలతో చిత్రించారు. పుస్తకం లోని మొత్తం పేజీల సంఖ్య47. పుస్తకం ధర 60రూపాయలు
పుస్తక ప్రతులకు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
హవేళీ ఘనపూర్ మెదక్ జిల్లా :9966946084

**పుస్తక సమీక్షకులు:**
**యాడవరం చంద్రకాంత్ గౌడ్**
**9441762105**

## 'మంగళగిరి 2.0' పుస్తక సమీక్ష

## మంగళగిరిలోనే చేనేత, గోల్డ్ హబ్లు ఎందుకు?

గుంటూరు జిల్లా మంగళగిరి గురించి మనం తెలుసుకోవలసిన అంశాలు చాలా ఉన్నాయి. మంగళగిరి అంటే చేనేత పరిశ్రమ, బంగారు ఆభరణాలు, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, ఎత్తయిన గాలిగోపురం, తిరునాళ, కొండపైన పానకాల స్వామి, కొండ శిఖరాన గండాలయ దీపం.. అనేకం గుర్తుకు వస్తాయి. క్రీస్తు పూర్వం 225 నాటికే ఉనికిలో ఉన్నట్లు ఆధారాలు ఉన్న చారిత్రక ప్రసిద్ధిగాంచిన పట్టణం ఇది. ఆంధ్ర శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, ఆనందగోత్రిజులు, విష్ణు కుండినులు, చాళుక్యులు, కాకతీయులు, ఢిల్లీ సుల్తానులు, రెడ్డి రాజులు, గజపతులు, శ్రీ కృష్ణదేవ రాయలు, కుతుబ్షాహీలు, ఆ తరువాత ఫ్రెంచ్, నిజాం, బ్రిటీష్ వారి పాలనలో మంగళగిరి ప్రాంతం ఉంది. రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన 157 అడుగులు, 11 అంతస్తుల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయ గాలిగోపురాన్ని 1807-09 కాలంలో అప్పటి ధరణికోట జమీందా రు రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు నిర్మించారు. ధరణి కోట జమిందారు మంగళగిరిలో ఇంత పెద్ద గాలి గోపురం కట్టడం ఏమిటి? ఇది మంగళగిరికి ఎన లేని ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ఇటువంటి మంగళగిరి చరిత్రని 36 రచనలు చేసిన, చేయితిరి గిన రచయిత, న్యాయవాది మాదిరాజు గోవర్ధన రావు సుదీర్ఘ పరిశోధన చేసి ఎన్నో అంశాలను కూలంకషంగా వివరిస్తూ 'మంగళగిరి 2.0' అనే పేరుతో పుస్తకం రాశారు. ఇటీవలే ఈ పుస్తకాన్ని విద్య, ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరిం చారు.





ఇందులో మంగళగిరి గురిం చి చారిత్రకంగా, రాజకీయంగా, సామాజికంగా అనే క ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. చెన్నై-కోల్కత 16వ నెంబర్ జాతీయ రహదారిపైన గుంటూరు-విజయవాడ నగరాల మధ్యన ఉన్న ఓ గ్రామం కాల క్రమంలో నగరంగా ఎదిగిన క్రమాన్ని రచయిత చాలా చక్కగా వివరించారు.

ఇక్కడ అత్యంత నైపు ణ్యం గల చేనేత కార్మికులు, చేయితిరిగిన స్వర్ణకా రులు, విద్యావం తులు, శాస్త్రవేత్తలు, వ్యాపారులు, క్రీడాకారులు అనేక మంది ఉన్నారు. చేనేత, దాని అనుబంధ వృత్తులు, వ్యాపారాలు, స్వర్ణకారులు ఇక్కడ 25 వేల మందికి పైగా ఉన్నారు. ఒక్క స్వర్ణకారులే 15 వేల మంది వరకు ఉంటారు. అందువల్లే ప్రభుత్వం మంగళగిరిని చేనేత, గోల్డ్ హబ్లుగా తిర్చిదిద్దుతోంది. మంగళగిరికి సంబంధించిన ఎన్నో చారిత్రక అంశాలను ఆధారలతోసహా రచయిత ఇందులో పొందుపరిచారు. పురాణలు, ఇతిహాసాలు, చారిత్రక గ్రంథాలను అధ్యయనం చేయ డంతోపాటు చరిత్రకారు లను, ఇతర అనేక మందిని కలిసి ఎంతో శ్రమించి గోవర్ధన్ ఈ పుస్తకం రాశారు. పుస్తకాలకు కాలం చెల్లిందను కుంటున్న రోజుల్లో సొంత ఊరిపై మక్కువతో ఆయన వ్యయప్రయాసలకోర్చి దీనిని తీసుకువచ్చారు. చేనేతకు ప్రసిద్ధి చెందిన నగరం అయినందున, ఆ వృత్తి, దాని అనుబంధ వృత్తులు చేసేవారందరూ పద్మశాలీ సామాజిక వర్గానికి చెందినవారే ఉంటారు. అందువల్ల మంగళగిరిలో అత్యధిక మంది పద్మశాలీయులు, ఇతర చేనేత ఆ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. ఇక్కడి విద్య సంస్థలు, వ్యాపారాలు, సినిమా హాళ్ల యాజమాన్యం... వంటివి వారి చేతి లోనే ఉంటాయి. రాజకీయాలు కూడా వారి చుట్టూ నే తిరుగుతుంటాయి. ఇక్కడ నాలుగు సార్లు ఎమ్మెల్యేలుగా పద్మశాలీయులే గెలిచారు. ఇప్పటి వరకు ఇద్దరే ఎమ్మెల్సీలు అయ్యారు. ఆ ఇద్దరూ వారే. టీటీ డీ బోర్డు సభ్యులుగా మంగళగిరి నుంచి ముగ్గురికి అవకాశం వచ్చింది. ఆ ముగ్గురూ పద్మశాలీ యులే. మునిసిపల్ చైర్మన్లు కూడా అందరూ చేనేత వర్గంవారే. రచయితలు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు.. కూడా వారే ఎక్కువగా ఉంటారు. అలాగే, ఇక్కడి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం సందర్భంగా ముఖ్యమైన తంతు వారే నిర్వ హిస్తారు. బ్రహ్మోత్సవాలలో స్వామివారి కళ్యాణం సందర్భంగా మెట్టెలు, మంగళసూత్రాలు, తలంబ్రాలు, మధుపర్కాలు, ఉత్తర జందెం స్థానిక పద్మశాలీయులే సమర్పించే ఆచారం అనాదిగా కొనసాగుతోంది. అయితే, 1915లో అప్పటి దేవస్థానం ధర్మకర్త ఆ ఆనవాయితీకి విరుద్ధంగా వ్యవహరిస్తే, పద్మశాలీయులు కోర్టుకు వెళ్లి తమ హక్కుని సాధించుకున్నారు. అప్పటి నుంచి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆ సాంప్రదాయం అలాగే కొనసాగుతోంది. ఇక్కడి చేనేత కార్మికులు అత్యంత నైపుణ్యంతో చేనేత వస్త్రాలను తయారు చేస్తారు. మంగళగిరి చేనేత కేంద్రంగా ఎదగడం, ఇక్కడి రంగుల ప్రత్యేకతలు, చేనేత వర్గం వారే స్వర్ణకారులుగా మారిన క్రమం ఇందులో వివరించారు. అతి సన్నని దారాలతో చేనేత వస్త్రాలను తయారు చేసే ఓర్పు, నైపుణ్యం వారికి ఉన్నందున, ఆ పరిశ్రమ దెబ్బతిన్న సమయంలో అంతే ఓర్పు, నైపుణ్యంతో చేసే బంగారు వస్తువుల తయారీలో వారు బాగా రాణించారు. మంగళగిరి రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల. ఎంతటి చైతన్యం ఉన్నా రాజకీయాలు శాంతియుతంగా నడపడం ఇక్కడి ప్రత్యేకత. కాంగ్రెస్, జనసంఘ్, బీజేపీ, కమ్యూనిస్టుల తోపాటు నాస్తిక, హేతువాద ఉద్యమాలు నడిచిన గడ్డ. ఇక్కడ ఒకప్పుడు కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువ. నాలుగు సార్లు వారే ఎమ్మెల్యేలుగా గెలిచారు. వేములపల్లి శ్రీకృష్ణ రెండు సార్లు గెలిచారు. విజయనగర సామ్రాజ్య వ్యవస్థాపకులైన హరిహరరాయలు, బుక్కరాయలు మంగళగిరి నుంచి వలస వెళ్లారు. మంగళగిరి కొండ, దేవాలయ విశిష్టత, ఆకలితో వచ్చిన అందరికీ 24%శ%7-365 రోజులు భోజనం పెట్టిన నిరతాన్నదాత్రి కైవారం బాలాంబ, మహానటుడు ఎన్టీఆర్ ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగంలో చేరడం, ఆయన మనవడు లోకేష్ ఎమ్మెల్యేగా ఓడటం, గెలవడం, మెగాస్టార్ చిరంజీవి ఇక్కడ 2వ తరగతి చదువుకోవడం, సీనీనటి జమున ఎన్నికలలో పోటీ చేయడం, రచయితలుగా, జర్నలిస్టులుగా కొలికపూడి బ్రదర్స్, శిరందాసు బ్రదర్స్ ఎదగడం, పూసపాటి నాగేశ్వర రావు, అందే నారాయణ స్వామి, ఏరోనాటికల్ ఇంజనీర్ నీలి రాజేంద్ర, రాయలసీమ యూనివర్సిటీ వీసీ ఉడతా వెంకట బసవ రావు వంటివారి గురించి, మంగళగిరి రాజధానిలో భాగమైన తర్వాత ఐటీ పార్క్, ఎయిమ్స్ వంటివి ఏర్పాటు కావడంతో ఏ విధంగా అభివృద్ధి చెందుతోంది... వంటి అన్ని అంశాలను ఆమూ లాగ్రం ఇందులో చోటు కల్పించారు. మంగళగిరికి సంబంధించిన అన్ని అంశాలను 30 భాగాలు విభజించి, 544 పేజీలతో సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో రచయిత గోవర్ధన్ చక్కటి తెలుగులో రాశారు. ఈ పుస్తకం చదివే పాఠకులకు తమ తమ గ్రామాలు అభివృద్ధి చెందిన క్రమం గుర్తుకు వస్తుంది.

**ఈ పుస్తకం వెల రూ. 490**
**కాపీలకు ఫోన్: 9440264336**

**శిరందాసు నాగార్జున, 9440222914**

సూర్య
విజయవాడ
సోమవారం
12 మే 2025



# బిజినెస్

## ఎమ్క్యూర్ 2025 ఐస్ బకెట్ ఛాలెంజ్

ముంబై/పూణే : మహిళల ఆరోగ్యాన్ని సమర్థించే ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ అయిన ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, మదర్స్ డేను అర్థవంతమైన మలుపుతో జరుపుకుంటోంది. దాని సమగ్ర మహిళా వెల్నెస్ బ్రాండ్ ఆర్త్ ద్వారా, ఎమ్క్యూర్ 2025 ఐస్ బకెట్ ఛాలెంజ్ పునరుద్ధరణలో చేరుతోంది –
సోషల్ మీడియాలో ప్రచార వీడియోలో బకెట్లతో యువకులు ఉన్నారు. ప్రతి ఒక్కరూ లోతైన శ్వాస తీసుకొని మంచు నీటిని తలపై పోసుకుంటారు – నవ్వుతూ, ఊపిరి పీల్చుకుంటూ, ఉల్లాసభరితమైన షాక్తో స్పందిస్తూ. ప్రతిచర్యలు విప్పుతున్నప్పుడు, స్క్రీన్పై ఒక శక్తివంతమైన సందేశం కనిపిస్తుంది. "ఐస్ బకెట్ ఛాలెంజ్ ముగిసి ఉండవచ్చు.... కానీ మన తల్లులకు వేడి ఆగలేదు."
ఈ ప్రచారం గురించి మాట్లాడుతూ, ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ నమితా థాపర్ మాట్లాడుతూ , "రుతువిరతి సమయంలో ఒడిదుడుకులను అనుభవించిన మహిళగా మరియు తల్లిగా, ముఖ్యంగా మదర్స్ డే నాడు దీనిని పరిష్కరించాల్సిన ముఖ్యమైన సమస్య అని నేను నిజంగా నమ్ముతున్నాను. ఎమ్క్యూర్ ఎల్లప్పుడూ మహిళల ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి కట్టుబడి ఉంది మరియు ఆర్థ్ చేసిన ఈ ప్రచారం మనం దేని కోసం నిలబడతామో ఖచ్చితంగా ప్రదర్శించడానికి అనుమతిస్తుంది. ఇది అర్థవంతమైన ప్రభావాన్ని చూపుతుందని మేము ఆశిస్తున్నాము." అని అన్నారు.




## భారీగా పెరుగుతున్న క్రిప్టో కరెన్సీ విలువ
### నెలలో ఏకంగా 37 శాతం వృద్ధి



క్రిప్టో కరెన్సీల విలువ ఇటీవల కాలంలో చాలా పెరుగుతుంది. ముఖ్యంగా పెట్టుబడిదారులు నమ్మకంగా పెట్టుబడికి ముందుకు రావడంతో వాటి ధర ఆకాశాన్ని అంటుతుంది. తాజాగా ప్రముఖ క్రిప్టో కరెన్సీ అయిన బిట్ కాయిన్ విలువ అమాంతం పెరుగుతూ పోతుంది. నెలరోజుల్లోనే బిట్ కాయిన విలువ 37 శాతానికి చేరింది. ఏకంగా ఒక బిట్ కాయిన్ లక్ష డాలర్లకు చేరుకుందంటే పెరుగుదుల ఎలా ఉందో? అర్థం చేసుకోవచ్చు.
అమెరికా, యూకే వాణిజ్య ఒప్పందంతో సహా ప్రపంచవ్యాప్తంగా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాల కారణంగా బిట్కాయిన్ ధర 1,00,000 డాలర్లకు చేరుకుంది. బిట్కాయిన్ ధర గత 24 గంటల్లో 4 శాతం పెరిగి 1,02,901.46 వద్ద ట్రేడవుతోంది. గత ఐదు రోజుల్లో ధర 8.87 శాతం పెరిగింది. అయితే గత ఒక నెలలో 37.20 శాతం లాభం. 2 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాప్ను తిరిగి పొందిన తర్వాత బిట్కాయిన్ అమెజాన్ను అధిగమించి ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆస్తిగా అవతరించింది. బిట్కాయి-న్ బలమైన రికవరీ 1,00,000 డాలర్ల మార్కును మళ్లీ దాటడం అనేది విధాన మార్పులు, సంస్థాగత విశ్వాసం, స్థూల ఆర్థిక ప్రతికూలతల ఆధారంగా జరిగిందని నిపుణులు చెబుతున్నారు. యూఎస్-చైనా, యూఎస్-యూకే వాణిజ్య చర్చల వల్ల పెరిగిన ఆశావాదం యూఎస్ ఫెడరల్ రిజర్వ్, డిజిటల్ రిస్క్ ఆస్తిగా బిట్కాయిన్ ద్వారా స్థిరమైన వడ్డీ రేట్లతో సహా విస్తృత మార్కెట్ సెంటిమెంట్ను పెంచిందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా బిట్కాయిన్ ఈటీఎఫ్ల ద్వారా పర్యావరణ వ్యవస్థకు అపూర్వమైన విశ్వసనీయత, డిమాండ్ను అందించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో వ్యూహాత్మక బిట్కాయిన్ రిజర్వ్ను స్థాపించడానికి అమెరికా ప్రభుత్వం తీసుకున్న చర్య ముఖ్యమైనదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డిజిటల్ ఆస్తులను సార్వభౌమ స్థాయిలో స్వీకరిస్తున్నారనే దానికి ఇది చారిత్రాత్మక సంకేతమని పేర్కొంటున్నారు. ప్రస్తుత పెరుగుదల విస్తృత బుల్లిష్ ర్యాలీకు సంబంధించిన రెండవ దశను సూచిస్తుంది. అలాగే 1,00,000 డాలర్ల మార్కు కంటే తక్కువ బిట్కాయిన్ను కొనుగోలు చేసే అవకాశం ఇక ఉండకపోవచ్చని పేర్కొంటున్నారు. బిట్ కాయిన్పై అన్ని వర్గాలలోనూ సంస్థాగత ఆసక్తి పెరుగుతుండడంతో ఈ స్థాయి పెరుగుదలకు కారణమని చెబుతున్నారు. అలాగే ఇతర క్రిప్టో కరెన్సీ ఇథీరియమ్ 20 శాతం కంటే ఎక్కువ జంప్తో కీలకమైన నిరోధం కంటే 2,200 డాలర్ల వద్ద ఉంది. అలాగే సొలానా 160 డాలర్ల కంటే ఎక్కువగా పెరగడంతో ఆల్ట్కాయిన్లు కూడా భారీ ఊపును పొందాయని నిపుణులు చెబుతున్నారు. టాప్ 10లోని ఇతర టోకెన్లు కూడా పెరిగాయి. విట్టువల్స్ ప్రొటోకాల్ 40 శాతం కంటే ఎక్కువ జంప్తో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత బ్రెట్ 37 శాతం, పెపే 30శాతం, స్టోరీ 27.5 శాతం, యూనిస్వాప్, అధికారిక ట్రంప్ %డ% ఎథెనా 25 శాతం కంటే ఎక్కువ పెరిగాయి.

## తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్ - సిల్వర్ రేట్లు



దేశంలో బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. శనివారం 10 గ్రాముల బంగారం ధర రూ.99,900 ఉండగా, ఆదివారం కూడా అంతే ఉంది. శనివారం కిలో వెండి ధర రూ.98,232 ఉండగా, ఆదివారం కూడా అంతే ఉంది.
హైదరాబాద్లో పది గ్రాముల బంగారం ధర రూ.99,900గా ఉంది. కిలో వెండి ధర రూ.98,798గా ఉంది.
విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.99,900గా ఉంది. కిలో వెండి ధర రూ.98,798గా ఉంది.
విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.99,900గా ఉంది. కిలో వెండి ధర రూ.98,798గా ఉంది.
ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.99,900గా ఉంది. కిలో వెండి ధర రూ.98,798గా ఉంది.
**స్పాట్ గోల్డ్ ధర?** అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధర స్థిరంగానే ఉంది. శనివారం ఔన్స్ గోల్డ్ ధర 3325 డాలర్లు ఉండగా, ఆదివారం కూడా అంతే ఉంది. ప్రస్తుతం ఔన్స్ సిల్వర్ ధర 32.74 డాలర్లుగా ఉంది.
**పెట్రోల్, డీజిల్ ధరలు** తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.45గా ఉంది. డీజిల్ ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.108.27గా ఉంది. డీజిల్ ధర రూ.96.16గా ఉంది. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.94.76గా ఉంటే, డీజిల్ ధర రూ.87.66గా ఉంది.

## బిల్గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం



మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదంలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు. 2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం బిల్గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం 9 లక్షల కోట్ల రూపాయలు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ.16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు.
కాగా, ప్రపంచంలో అత్యంత ధనవంతుడు, టెస్లా అధినేత ఎలన్ మస్క్ పై ఇటీవల బిల్గేట్స్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అమెరికా పలు పేద దేశాలకు అందించే సహాయంలో మస్క్ కోత విధించిన సంగతి తెలిసిందే. ఎలన్ మస్క్ నిర్ణయం వల్ల పేద దేశాల్లో పిల్లల భవిష్యత్తు నాశనం అవుతోందని బిల్గేట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, గేట్స్ ఫౌండేషన్ను బిల్గేట్స్, మిలిందా 2000 సంవత్సరంలో స్థాపించారు. గేట్స్ ఫౌండేషన్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఛారిటబుల్ ట్రస్ట్.

## ఫెనామ్ రక్తదాన శిబిరం



హైదరాబాద్ : సమాజ సేవలో భాగంగా గ్లోబల్ ఏఐ దిగ్గజం, ఫెనామ్ ఇండియా కీలక ముందడుగు వేసింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సంస్థకు చెందిన ఫెనామ్ కేర్స్లిమరియు లిబాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, విశాఖపట్నం నగరాల్లో రక్తదాన, ఆహారదాన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాయి.చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ తో భాగస్వామ్యంలో ఫెనామ్ కు చెందిన 150 మందికి పైగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్త అవసరాన్ని తీర్చడంలో ఇది ఎంతో ఉపయోగపడిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.
ఈ సందర్భంగా ఫెనామ్ ఇండియా హెచ్.ఆర్. విభాగం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండీ మాట్లాడుతూ, "ఫెనామ్ లో ఉద్యోగులే మా బలము. వారి మానవత్వం, స్పందన మాకు గర్వకారణం. వ్యాపార ప్రయోజనాలతో పాటు సమాజ సేవలోనూ భాగస్వాములం కావాలన్నదే మా లక్ష్యం," అని పేర్కొన్నారు.ఇక, రాబిన్ హుడ్ ఆర్మీ సహకారంతో హైదరాబాద్లోని ఏడు నిరుపేద ప్రాంతాలతో పాటు లిబసవతారకం ఆసుపత్రిలో ఆకలితో బాధపడుతున్న వారికి 2,000కి పైగా ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. విశాఖపట్నంలోనూ ఇదే తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రజలకు ఉపశమనాన్ని ఇచ్చే ప్రయత్నాల్లో భాగంగా ఫీనమ్ చేపట్టిన ఈ చర్యలు, సంస్థ యొక్క సామాజిక నిబద్ధతకు నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
రక్తం ఇచ్చి ప్రాణాలను కాపాడుతున్న ఫీనమ్ %-% ఆకలితో బాధపడుతున్నవారికి ఆహారం అందిస్తూ ఆశను నింపుతోంది. ఒక మంచి కార్యానికి పునాది వేసిన ఫీనమ్ ముందుకు సాగుతోంది.

## రెండు దశల్లో మెర్సిడెస్-బెంజ్ ఇండియా ధరల సవరణ

పూణే: భారతదేశంలో అత్యంత కావాల్సిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్ ఇండియా జూన్ 1 మరియు సెప్టెంబర్ 1, 2025 నుండి అమలులోకి వచ్చే దాని మోడల్ శ్రేణి యొక్క ఎక్స్-షోరూమ్ ధరల యొక్క వినూత్నమైన రెండు-దశల ధర సవరణను ప్రకటించింది. ఈ అస్థిరమైన ధర సవరణ వినియోగదారులు వారి ఆర్థిక వ్యయానికి సరిపోయేలా వారి కొనుగోళ్లను ప్లాన్ చేసుకునే సౌలభ్యాన్ని అందిస్తుంది. జనవరి 2025 నుండి ఫారెక్స్ రేట్లలో బాగా పెరుగుదల కారణంగా ధర సవరణ ప్రేరేపించబడింది, ఇది భాగాలు మరియు ఉత్పత్తుల ధర నిర్మాణాన్ని, ముఖ్యంగా సిబియు లను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. మెర్సిడెస్-బెంజ్ ఇండియా స్థానికీకరణ ప్రయత్నాలను పెంచుతూనే ఉన్నందున ఖర్చు పెరుగుదలలో స్వల్ప భాగాన్ని మాత్రమే వినియోగదారులకు బదిలీ చేస్తోంది. మెర్సిడెస్-బెంజ్ ఇప్పటివరకు ఈ విపరీతమైన ఖర్చు పెరుగుదలను తట్టుకుంటూనే ఉన్నప్పటికీ, నిర్వహణ ఖర్చులపై ప్రభావాన్ని భర్తీ చేయడానికి మరియు వ్యాపార స్థిరత్వాన్ని కొనసాగించడానికి ఇప్పుడు మార్కెట్లోకి కనీస ఖర్చును బదిలీ చేయవలసి వచ్చింది.
సంతోష్ అయ్యర్, మేనేజింగ్ డైరెక్టర్ %డ% ఇఈఓ , మెర్సిడెస్-బెంజ్ ఇండియా మ్లాడుతూ "గత నాలుగు నెలలుగా, మార్కెట్లో రూపాయి విలువ తగ్గింది, యూరో నుండి మారకపు రేటులో సుమారు 10% తగ్గుదల, దీని వలన మా వ్యాపార కార్యకలాపాలపై గణనీయమైన వ్యయ ఒత్తిళ్లు ఏర్పడ్డాయి. యూరో- రేటులో ఈ నిటారుగా ఉన్న మార్పు భాగాలు మరియు సిబియు కార్ల దిగుమతుల ధరను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. మేము ఇప్పటివరకు మారకపు రేటు వ్యత్యాసాన్ని ఎక్కువగా గ్రహిస్తున్నాము మరియు మా స్థానికీకరణ చొరవలను పెంచుతున్నాము, ఇప్పుడు దానిలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదిలీ చేయవలసి వస్తుంది. ఫారెక్స్ కదలిక ద్వారా ప్రభావితమైన కార్యాచరణ ఖర్చులలో నిరంతర పెరుగుదల, ఈ స్వల్ప ధర సవరణను తప్పనిసరి చేస్తుంది, దీనిని మేము కంపెనీ మరియు మా ఫ్రాంచైజ్ భాగస్వాముల స్థిరమైన వ్యాపారం కోసం మార్కెట్కు బదిలీ చేస్తాము."
లువ ఆధారిత సౌకర్యవంతమైన ఫైనాన్సింగ్ ప్రోగ్రామ్లతో పాటు ధర సవరణ కోసం ఈ అస్థిరమైన విధానం, ఏదైనా ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వినియోగదారులకు వారి అవసరాలకు తగినట్లుగా వారి కొనుగోళ్లను ప్లాన్ చేసుకోవడానికి బలమైన వెసులుబాటును కూడా అందిస్తుంది." అన్నారు.

## 'గుజరాత్ ఐటీ/ఐటీఈఎస్ పాలసీ 2022-27 రోడ్ షో'



హైదరాబాద్ మే 2025: గుజరాత్ ప్రభుత్వం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ భాగస్వామ్యంతో గణేష్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, గుజరాత్ ఐటీ/ఐటీఈఎస్ పాలసీ 2022-27 కోసం మూడవ రోడ్షోను హైదరాబాద్లో విజయవంతంగా నిర్వహించింది. అసోచామ్ సహకారంతో నిర్వహించిన హైదరాబాద్లో జరిగిన ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది, భారతదేశం అంతటా 200 కంటే ఎక్కువ ప్రముఖ ఐటీ మరియు ఐటీఈఎస్ కంపెనీలను ఆకర్షించింది. ఇది గుజరాత్ యొక్క పరివర్తనాత్మక చొరవలు మరియు విధానాలను ప్రదర్శించింది, అదే సమయంలో గణేష్ హౌసింగ్ యొక్క ఫ్లాగ్షిప్ ప్రాజెక్ట్, మిలియన్ మైండ్స్ టెక్ సిటీని హైదరాబాద్ యొక్క టెక్ నెట్వర్క్కు పరిచయం చేసింది.
ఈ కార్యక్రమంలో అసోచెమ్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మండలి మాజీ ఛైర్మన్ మరియు భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫీనిక్స్ గ్రూప్ %డ% ఈపీ సిఈఈ ఛైర్మన్ శ్రీకాంత్ బాడిగ, గుజరాత్ ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఎఎస్ మోనా ఖందర్, గుజరాత్ ప్రభుత్వ ఐసిఎస్ డైరెక్టర్ – ఐసిఎస్ డైరెక్టర్ – ఐసిఎస్ %డ% ఇ-గవర్నెన్స్, గిఫ్కట్ సిటీ డైరెక్టర్ – ఐఎఫ్ ఎస్సీ విభాగం అధిపతి సందీప్ షా, ఐటి – ఐటిఈఎస్ అసోచమ్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మండలి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %డ% సిటిఓ – శ్రీ రాంబాబు బూరుగు కన్వీనర్, ఔటి ఔటిఈఎస్ అసోచెమ్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మండలి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %డ% సీటిఓ – శ్రీ రాంబాబు బూరుగు కన్వీనర్, గణేష్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షుడు వీరేన్ మెహతా, ప్రముఖ పరిశ్రమ నాయకులు, విధాన నిర్ణేతలు మరియు గుజరాత్ ప్రభుత్వం నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. గుజరాత్ ఐటీ/ఐటీఈఎస్ పాలసీ 2022-27 కింద అందించే వివిధ ప్రోత్సాహకాలపై ఆకర్షణీయమైన సెషన్లు అంతర్దృష్టులను అందించాయి, రాష్ట్రాన్ని అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ హబ్గా నిలిపాయి.
, గణేష్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ అన్మోల్ పటేల్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు: "హైదరాబాద్ భారతదేశంలో తదుపరి ప్రధాన ఐటీ హబ్గా వేగంగా అభివృద్ధి చెందుతోంది, అనేక ప్రముఖ టెక్ కంపెనీలు నగరంలో తమ ఉనికిని స్థాపించుకుంటున్నాయి. ఈ ఊపుతో, ఇక్కడ వాటాదారులను నిమగ్నం చేయడం మరియు మా మిలియన్ మైండ్స్ టెక్ సిటీ విలువ ప్రతిపాదనను ప్రదర్శించడం ఒక వ్యూహాత్మక నిర్ణయం. హైదరాబాద్ రోడ్షోకు లభించిన అఖండ స్పందన మాకు నిజంగా గౌరవంగా ఉంది. తెలంగాణలోని పరిశ్రమ నాయకులు మరియు వాటాదారులు చూపిన బలమైన నిబద్ధత డిజిటల్ ఆవిష్కరణలను నడిపించడంలో, ప్రతిభను పెంపొందించడంలో మరియు మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధిని సాధించడంలో గుజరాత్ ఐటీ/ఐటీఈఎస్ మరియు జిసిసి విధానాల పరివర్తన సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. ఈ రోడ్షోలు భారతదేశ సాంకేతిక దృశ్యాన్ని పునర్నిర్మించడంలో సహాయపడే అర్థవంతమైన సహకారాలు మరియు దీర్ఘకాలిక పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తున్నాయని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము." అన్నారు.
ఈ కార్యక్రమంలో గుజరాత్ ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి మోనా ఖందర్ఐ ఎఎస్ మాట్లాడుతూ, "గుజరాత్ పాలసీ 2022-27 హై-ఎండ్ తయారీ, డిజిటల్ పరివర్తనను సజావుగా అనుసంధానించే డైనమిక్ మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పర్యావరణ వ్యవస్థను సృష్టించాలనే మా దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ధోలేరాలోని సెమీకండక్టర్ హబ్, ప్రపంచ సహకారాలు మరియు నైపుణ్యం మరియు పరిశోధనపై బలమైన ప్రాధాన్యత వంటి మార్గదర్శక చొరవలతో, పోటీతత్వ ప్రపంచ దృశ్యంలో అభివృద్ధి చెందడానికి మేము పరిశ్రమలు మరియు స్టార్టప్లను శక్తివంతం చేస్తున్నాము. అహ్మదాబాద్లోని దార్శనిక మిలియన్ మైండ్స్ టెక్ సిటీ వంటి ప్రాజెక్టులు సాంకేతికత మరియు ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిచ్చే గమ్యస్థానంగా గుజరాత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయి, మా వృద్ధి ఆశయాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందిస్తున్నాయి. ఈ సమగ్ర విధానం ద్వారా, గుజరాత్ వృద్ధిని నడిపించడమే కాకుండా 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారే ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తోంది." అన్నారు.

## జీ తెలుగులో రాబిన్ హుడ్

హైదరాబాద్ : తెలుగు ప్రేక్షకులకు ఇరవై నాలుగు గంటలు నాన్స్టాప్ వినోదం అందించే జీ తెలుగు ఈ వారం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలతో అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ సినిమా 'రాబిన్హుడ్' ను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. చిన్నపిల్లల్లోని నటనా ప్రతిభను వెలికితీస్తూ అశేష ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న డ్రామా జూనియర్స్ 8 ఈ వారం మాతృదినోత్సవం ప్రత్యేక ఎపిసోడ్తో అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచీ జీ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జీ తెలుగు సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈ వారం ఫినాలేకి చేరుకుంది. అంతేకాదు కుటుంబ కథతో పవన్ సాయి, అక్షిత, భావన ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్న సరికొత్త సీరియల్ ఘరానా మొగుడు ప్రారంభంకానుంది. యాక్షన్ ఎంటర్టైనర్ రాబిన్హుడ్ ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, డ్రామా జూనియర్స్ 8 మాతృదినోత్సవ ప్రత్యేక ఎపిసోడ్ రాత్రి 9 గంటలకు, సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఆదివారం రాత్రి 9 గంటలకు, సరికొత్త ధారావాహిక ఘరానా మొగుడు మే 12న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో!
అంతేకాదు! జీ తెలుగు మే 12న మరో కొత్త ధారావాహిక ఘరానా మొగుడు ప్రారంభిస్తోంది.
ఈ శనివారం నుంచి సోమవారం వరకు వరుస కార్యక్రమాలతో వినోదం పంచేందుకు సిద్ధమైన జీ తెలుగు.... మీరూ మిస్కాకండి!




## హ్యుందాయ్ మోటార్ ఇండియా
# 29 వసంతాల వేడుక




చెన్నై : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన 29వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది. మే 06, 1996న స్థాపించబడిన హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భారతదేశంలో అత్యంత విశ్వసనీయ ఆటోమోటివ్ బ్రాండ్లలో ఒకటిగా విజయవంతంగా ఉద్భవించింది. భారతదేశంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ %బా% తన ప్రయాణంలో 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, అది శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు కస్టమర్ కేంద్రీకృతత పట్ల తన అచంచలమైన అంకితభావాన్ని కొనసాగిస్తుంది.ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్సూ కిమ్, "భారతదేశాన్ని ప్రపంచ తయారీ మరియు వాణిజ్యానికి కేంద్రంగా ఊహించుకుంటూ, హ్యుందాయ్ 29 సంవత్సరాల క్రితం దేశంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. నేడు, మేము ఎంత దూరం వచ్చామో దాని పట్ల అపారమైన గర్వం కలిగి ఉన్నాము – స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్లను అందించడం మాత్రమే కాకుండా, ఆవిష్కరణ, స్థిరత్వం మరియు మా కస్టమర్లతో లోతైన సంబంధాన్ని ప్రతిబింబించే భవిష్యత్తు. 'మానవత్వానికి పురోగతి' అనే మా ప్రపంచ దృష్టి ద్వారా మార్గనిర్దేశం చేయబడిన హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ , సమాజానికి అర్థవంతంగా దోహదపడుతూనే, ఉత్పత్తులు మరియు సేవలలో పరివర్తనను కొనసాగిస్తుంది." అన్నారు.

## ఎస్బీఐకి రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా..?



నిబంధనలను పాటించనందుకు బ్యాంకులు మరియు ఎన్బిఎఫ్సి లపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు జరిమానాలు విధిస్తూనే ఉంది. కొన్ని రోజుల క్రితం ఆర్బిఐ ఇండియన్ బ్యాంక్పై జరిమానా విధించింది. ఈ విషయానికి సంబంధించిన వార్తలు ఏమిటంటే ఈసారి నిబంధనలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%బాదీ×%), జాన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్పై జరిమానా విధించింది. కొన్ని లోపాల కారణంగా బ్యాంకులపై ఈ చర్య తీసుకుంది. ఎస్బిఐ పై రిజర్వ్ బ్యాంక్ రూ.1,72,80,000 జరిమానా విధించింది. దీనికి ముందే %బాదీ×% కి సెంట్రల్ బ్యాంక్ జరిమానా విధించింది. ఈసారి కూడా కొన్ని నియమాలను పాటించనందుకు ఎస్బిఐ కి ఈ జరిమానా విధించింది ఆర్బీఐ. వీటిలో 'రుణాలు, అడ్వాన్సులు-చట్టబద్ధమైన, ఇతర పరిమితులు', 'కస్టమర్ రక్షణ %-% అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం' 'బ్యాంకుల ద్వారా కరెంట్ ఖాతాలను తెరవడం వంటివి ఉన్నాయి.
బ్యాంకు కస్టమర్లతో చేసుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రశ్నించనందుకు జరిమానా విధించినట్లు ఆర్బిఐ తెలిపింది. దీనితో పాటు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్పై ఆర్బిఐ రూ. 1 కోటి జరిమానా కూడా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 నిబంధనలను పాటించనందుకు ఈ జరిమానా విధించింది. నిబంధనలను పాటించనందున కూడా ఈ చర్య తీసుకున్నట్లు ఆర్బిఐ స్పష్టం చేసింది. రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. ఆర్బిఐ ఎప్పటికప్పుడు ఇటువంటి జరిమానా చర్యలు తీసుకుంటుంది. ఈ రకమైన చర్య బ్యాంకు కస్టమర్లపై ఎటువంటి ప్రభావం చూపదు. బ్యాంకింగ్ కార్యకలాపాలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు మునుపటిలాగానే కొనసాగుతాయి.

## ఒక్క మిస్డ్ కాల్తో పీఎఫ్ సమాచారం




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ భారతదేశ ఉద్యోగుల కోసం మొట్టమొదటి సామాజిక భద్రతా పథకం. ఈ స్కీమ్ 1952లో స్వతంత్ర దేశంలో చట్టబద్ధం చేశారు. ఈ పథకం తరతరాలుగా ఉద్యోగులకు సేవలందిస్తూనే ఉంది. పదవీ విరమణ తర్వాత సంవత్సరాల్లో వారికి ఒకేసారి చెల్లింపుతో పాటు నెలవారీ పెన్షన్ (తరువాత 1995లో ప్రవేశపెట్టబడింది) ద్వారా గణనీయమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది.
ఈపీఎఫ్ స్కీమ్ ద్వారా ఉద్యోగులు ఆర్తిక భద్రతను పొందుతున్నారు. ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం ప్రాథమిక జీతంలో 12 శాతం ఉద్యోగి జీతం నుంచి తీసివేయబడుతుంది. అలాగే ఉద్యోగి పూర్తి సహకారం ఈపీఎఫ్ ఖాతాకు వెళుతుండగా, ఉద్యోగి సహకారంలో 3.67 శాతం అదే కార్పస్కు వెళ్తుంది. అయితే 8.33 శాతం ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ అని పిలిచే పెన్షన్ ఖాతాలోకి వెళ్తుంది. అయితే సగటు ఉద్యోగికి ఈపీఎఫ్ పీఎఫ్ బ్యాలెన్స్ ఏమిటో కష్టంగా ఉంటుంది.అయితే చిన్న మిస్డ్ కాల్ ద్వారా ఈపీఎఫ్ సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉందని చాలా మందికి తెలియదు. ఈ నేపథ్యంలో మిస్డ్ కాల్ ద్వారా ఈపీఎఫ్ బ్యాలెన్స్ ఎలా తెలుసుకోవచ్చో? చూద్దాం.
ఒక ఉద్యోగి అంటే ఈపీఎఫ్ఓ సబ్స్క్రైబర్ 9966044425 నంబర్కు మిస్డ్ కాల్ ఇస్తే పీఎఫ్ సమాచారం తెలుసుకోవచ్చు. ఈ నెంబర్కు కాల్ చేస్తే ఆటోమెటిక్గా డిస్కనెక్ట్ అవుతుంది. అయితే మీరు ఈపీఎఫ్ఓ రిజిస్టర్ చేసిన ఫోన్ నంబర్ నుంచి మిస్డ్ కాల్ ఇస్తేనే పీఎఫ్ సమాచారం వస్తుంది. ఈ సేవకు అర్హత పొందే ముందు మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్) మీ ఆధార్ లేదా పాన్ లేదా బ్యాంక్ ఖాతాకు లింక్ అయ్యిందని నిర్ధారించుకోవాలి. ఈపీఎఫ్ సబ్స్క్రైబర్లు ఎస్ఎంఎస్ ద్వారా సేవను కూడా ఉపయోగించవచ్చు. ఈ ఎస్ఎంఎస్ను వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి 7738299899 కు పంపాలి. ఈ సేవలను ఇంగ్లిష్, హిందీతో పాటు స్థానిక భాషలైన బెంగాలీ, పంజాబీ, గుజరాతీ, మరాఠీ, కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.

# మరి కొద్ది గంటల్లో హాట్ లైన్ చర్చలు.. రంగం సిద్ధం..




న్యూఢిల్లీ, మే 11: భారత్, పాకిస్థాన్ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఇరు దేశాలు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్లైన్లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్లు పాల్గొనున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపుతోపాటు ఉద్రిక్త వాతావరణం తగ్గించడం వంటి కీలక అంశాలు ఈ చర్చలలో ప్రస్తావనకు రానున్నాయి. మే 10వ తేదీ సాయంత్రం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. భారత సైన్యం సమాధానం కారణంగా పాకిస్తాన్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. చివరకు అమెరికాను రాయబారం కోసం వేడుకోగా, ట్రంప్ చర్చలతో భారతదేశం కాల్పుల విరమణకు అంగీకరించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ కి ఫోన్ చేశారు. ఈ రోజు సాయంత్రం5.00 గంటల నుంచి నుంచి భూమి,వాయు,సముద్రంపై కాల్పులతోపాటు సైనిక చర్యలను ఇరుపక్షాలు నిలిపి వేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయాలని ఈ రోజు రెండు పార్టీలకు ఆదేశాలు అందాయన్నారు. ఈ క్రమంలో డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్ మే 12న మధ్యాహ్నం 12 గంటలకు మళ్లీ చర్చించనున్నట్లు వెల్లడించారుఅయి-ఁతే ఈ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే పాక్ మరోసారి భారత్పై కవ్వింపు చర్యలకు పాల్పడింది. దీంతో ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందాన్ని పాకిస్థాన్ మళ్లీ ఉల్లంఘించినట్లు అయింది. ఈ అంశం సైతం సోమవారం చర్చల్లో కీలక అంశంగా మారే అవకాశముందని తెలుస్తోంది. ఈ హాట్ లైన్ చర్చల కోసం ఇరు దేశాలు రంగం సిద్ధం చేస్తున్నాయి.

## రావల్పిండిలోనూ 'భారత సేన గర్జించింది'

### రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్



న్యూఢిల్లీః : ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందన్నారు. ఉత్తర్రప్రదేశ్లో బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని వర్చువల్గా ప్రారంభించిన ఆయన ఉగ్ర శక్తులకు భారత్ దీటుగా బదులిస్తుందన్నారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాదంపై పోరులో దృఢ సంకల్పంతోపాటు మన సైనిక శక్తి సామర్థ్యాలను చాటిచెప్పిందన్నారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరిందన్నారు. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని, కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసిందన్నారు.

## దాడికి పాల్పడింది మేమే

### నిజం చెప్పిన దాయాది దేశం..



న్యూఢిల్లీః నిజం నిప్పులాంటిది. ఈ రోజు కాకపోయినా, రేపైనా బయటకు వస్తుంది. ప్రస్తుతం పాకిస్తాన్ అదే చేసింది. ఇన్నాళ్లు పాలకులు అధికారుల నోరు మూసినా, నిజం అన్నది బయటపడింది. దాయాది దేశానికి చెందిన ఎయిర్ఫోర్స్కు చెందిన ఓ అధికారి అసలు గుట్టు బయటపెట్టారు. దాడికి పాల్పడింది తామేనని నిజం అంగీకరించాడు. ఇంతకీ అసలు నిజం ఏంటి? ఇంకాస్త లోతుల్లోకి వెళ్తే..సరిగ్గా ఆరేళ్ల కిందట అంటే 2019లో జమ్మూకాశ్మీర్లోని పుల్వామాలో టెర్రరిస్టుల దాడి జరిగింది. ఈ ఘటనలో 40 మంది సైనికులు మరణించారు. ఈ బాంబుదాడి వెనుక తమ హస్తం ఉందని అంగీకరించింది పాకిస్థాన్. ఈ విషయాన్ని పాక్ వాయుసేన ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబ్ అహ్మద్ మీడియా సమావేశంలో బయటపెట్టారు. ఇన్నాళు ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని చెప్పుకుంటూ వచ్చింది. ఇస్లామాబాద్ పాలకులు చెబుతున్నవి అబద్దాలేనని తేలిపోయింది.అప్పటి ప్రధాని ఇమ్రానా న్ ఈ దాడిలో తమ పాత్ర లేదని పదేపదే చెప్పుకొచ్చారు. దీనిపై వివరాలు సేకరించిన మోదీ సర్కార్.. టెర్రరిస్టు స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్ చేపట్టారు. ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేశారు. సర్జికల్ స్ట్రైక్తో అప్పటి ప్రధాని ఇమ్రానా న్ గుండెల్లో రైళ్లు పరుగెత్తిన విషయం తెల్సిందే.

పుల్వామా దాడికి సంబంధించి పీఓకేలోని జేషే మహ్మద్ ఉగ్రవాద శిబిరంపై వైమానిక దాడులు చేపట్టింది భారత్. పాకిస్తాన్ ప్రతి స్పందన నేపథ్యంలో వైమానిక దాడికి దారి తీసింది. ఈ క్రమంలో భారత పైలట్ అభినందన్ వర్ధమాన్ అక్కడి సైన్యం అదుపులోకి తీసుకుంది. అయితే, రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కొన్నిరోజుల తర్వాత అభినందన్ను విడుదల చేస్తున్నట్లు ఆదేశ ప్రధాని జాతీయ అసెంబ్లీలో వెల్లడించారు.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జరిగిన మీడియా సమావేశంలో డీజీఐఎస్పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదురి, నేవీ అధికారులో కలిసి ఔరంగజేబ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్తాన్కు చెందిన గగనతలం, భూభాగం, జల సరిహద్దులకు ముప్పుగా పరిణమిస్తే ఎదుర్కొనేందుకు రాజీ పడబోమన్నారు.దానిని పట్టించుకోకుండా ఉండలేమని బయటపెట్టారు. మా దేశ ప్రజల కీర్తి మొత్తం దళాల్లో ఇమిడి ఉందన్నారు. పుల్వామాలో మా అద్భుతమైన ఎత్తుగడలను చూపించామని, వ్యూహాత్మక చతురతను ప్రదర్శించామని వెల్లడించారు. ఔరంగజేబ్ అహ్మద్ వ్యాఖ్యలతో ఉగ్రవాదాన్ని పోషిస్తోందన్నది పాకిస్థాన్ అనేది మరోసారి స్పష్టమైందన్నారు. పుల్వామా దాడితో తమకు సంబంధం లేదని దాయాది దేశం బుకాయించినా, వైమానిక అధికారి వ్యాఖ్యలతో అసలు వాస్తవం బయటకు వచ్చిందన్నారు. ఇప్పుడు కాకపోయినా రేపైనా పహల్గామ్ దాడి బయటకు వస్తుందని అంటున్నారు భారత అధికారులు.

## డిల్లీ విమానాశ్రయంలో 100 విమాన సర్వీసులు రద్దు



దిల్లీ: భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు.. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం ఒక్కరోజే దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే దాదాపు 100 విమాన సర్వీసులు రద్దయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్– పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ దేశంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. దిల్లీ విమానాశ్రయం నుంచి రద్దయిన వాటిలో 96 దేశీయ సర్వీసులు కాగా.. ఒక అంతర్జాతీయ సర్వీసు ఉన్నట్లు సమాచారం. ఈ విమానాలన్నీ ఆదివారం ఉదయం 5గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల మధ్య రద్దయినట్లు సంబంధితవర్గాలు పేర్కొన్నాయి. దిల్లీ విమానాశ్రయం సాధారణంగానే పనిచేస్తోందని దిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు లిమిటెడ్ తెలిపింది. గగనతల డైనమిక్స్లో మార్పులు, కట్టుదిట్టమైన భద్రత నేపథ్యంలో కొన్ని విమానాల షెడ్యూళ్లు, భద్రతా తనిఖీ కేంద్రం ప్రాసెసింగ్ నియమాలు ప్రభావితం కావొచ్చని పేర్కొంది.

## రష్యాతో ప్రత్యక్ష చర్చలకు సిద్ధం: జెలెన్స్కీ

రష్యా అధినేత పుతిన్తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు. ఇస్తాంబుల్ వేదికగా చర్చలకు పుతిన్ ఆహ్వానాన్ని నేరుగా ఆయన ప్రస్తావించలేదు. కానీ, "ఎట్టకేలకు రష్యా యుద్ధం ముగించే విషయాన్ని పరిశీలిస్తోంది" అని పేర్కొన్నారు. చాలా రోజుల నుంచి ఇందుకోసమే ప్రపంచం మొత్తం ఎదురు చూస్తోందన్నారు. యుద్ధం ముగింపులో మొదటి అడుగు కాల్పుల విరమణే అని పేర్కొన్నారు. ఈ మారణకాండను ఒక్కరోజు కూడా కొనసాగించడంలో అర్థం లేదు. రష్యా కాల్పుల విరమణ ధ్రువీకరణ కోసం ఎదురు చూస్తున్నాం. రష్యా ప్రతినిధులను కలిసేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు. సోమవారం నుంచి మొదలయ్యే 30 రోజుల కాల్పుల విరమణను రష్యా ఉల్లంఘిస్తే.. మరిన్ని ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బ్రిటన్ ప్రధాని స్టార్మర్ సహా పలువురు ఐరోపా నాయకులు వెల్లడించారు.మరోవైపు కీవ్తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఈ మేరకు ఇస్తాంబుల్ను చర్చల వేదికగా ప్రకటించారు. ఈ చర్చల ద్వారా పూర్తిస్థాయి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

# మళ్లీ గెలికితే విధ్వంసమే

■ ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. ■ అమెరికాకు తేల్చి చెప్పిన ప్రధాని మోడీ.. ■ మాకు మధ్యవర్తిత్వం అవసరం లేదు ■ పీఓకే, ఉగ్రవాదుల అప్పగింతపై మాత్రమే చర్చలు.. ■ పాక్ యుద్ధంలో ఓడిపోయింది.. ■ పీవోకే విషయంలో ఎవరి జోక్యం వద్దన్నది మా అభిమతం ■ యూఎస్ వైస్ ప్రెసిడెండ్ జేడీవాన్స్ తో ప్రధాని మోడీ



న్యూఢిల్లీః పాకిస్తాన్ చర్చల్లో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే) తిరిగి పొందడం, ఉగ్రవాదుల అప్పగించపై మాత్రమే ఉంటుందని భారత్ అమెరికాకు స్పష్టం చేసింది. "కాశ్మీర్ విషయంలో మాకు చాలా స్పష్టమైన వైఖరి ఉంది, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) తిరిగి రావడం అనే ఒకే ఒక విషయం మిగిలి ఉంది. ఇంకేమీ మాట్లాడటానికి లేదు. ఉగ్రవాదులను అప్పగించడం గురించి వారు మాట్లాడితే, మనం మాట్లాడుకోవచ్చు. మాకు వేరే ఏ అంశం ఉద్దేశం లేదు.భారత్ పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించాలని మేము కోరుకోవడం లేదు." అనే విషయాన్ని ప్రధాని మోడీ, అమెరికాకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యటకులను పాక్ ప్రేరేపిత లష్కరేతోయిబా ఉగ్రవాదులు హతమార్చారు. దీనికి ప్రతీకారంగా భారత్ "ఆపరేషన్ సిందూర్" చేపట్టింది. పీఓకే, పాకిస్తాన్ లోని జైషేమహ్మద్, లష్కరేతోయిబా ఉగ్రవాద స్థావరాలపై దాడులు నిర్వహించింది. ఆ తర్వాత పాక్ డ్రోన్లతో, క్షిపణులతో భారత్పైకి దాడి చేసింది. దీనికి ప్రతీకారంగా శనివారం తెల్లవారుజామున భారత్ పాకిస్తాన్లోని కీలక ఆర్మీ, వైమానిక స్థావరాలపై భారీ దాడులు చేసింది. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

ఈ నేపథ్యంలో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, ఈ చర్చల్లో యూఎస్ వైస్ ప్రెసిడెండ్ జేడీవాన్స్ కీలకంగా వ్యవహరించారు. ఆయన ప్రధాని మోడీతో ఒప్పందం గురించి మాట్లాడారు. అయితే, భారత్ తన నిర్ణయాన్ని జేడీ వాన్స్కి స్పష్టం చేసింది. మరోసారి పాకిస్తాన్ దాడికి తెగబడితే, చాలా దారుణమైన ప్రతిదాడిని ఎదుర్కోవాల్సి వస్తుందని మోడీ జేడీ వాన్స్కి తెలిపారు. గత 40 ఏళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదానికి కారణమవుతోందని చెప్పారు.

రెండు దాయాది దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను ప్రత్యక్షంగా ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ దాడులు జరిగిన అదే రాత్రి, భారతదేశం పాకిస్తాన్ అంతటా 26 స్థావరాలపై దాడులు చేసి ప్రతీకారం తీర్చుకుంది. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢ సంకల్పాన్ని ప్రదర్శించింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, రెండు దేశాలు ఒకదానికొకటి సైనిక కదలికలను నిశితంగా పరిశీలిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. అంతర్జాతీయ సమాజానికి, పాకిస్తాన్కు ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారు. భారతదేశం సరిహద్దు దాడులను సహించదని, అలాంటి ఏవైనా చర్యలను అధిక శక్తితో ఎదుర్కొంటామని ప్రదాని మోదీ వెల్లడించారు. ఈ పరిణామం, సరిహద్దు ఉగ్రవాదం, రెచ్చగొట్టే చర్యలను ఎదుర్కోవడంలో భారతదేశ విధానం మరింత చురుకైన, నిర్ణయాత్మక వ్యూహానికి మారిందని, దాని జాతీయ భద్రత విషయంలో రాజీకి అవకాశం లేదని సూచిస్తుంది.

ఆపరేషన్ సిందూర్ ముగియలేదని ప్రధాని మోదీ మరోసారి స్పష్టం చేశారు. "మనం కొత్త సాధారణ స్థితిలో ఉన్నాం, ప్రపంచం దీనిని అంగీకరించాలి. పాకిస్తాన్ దీనిని అంగీకరించాలి, ఇది యథావిధిగా వ్యాపారం కాదు" అని మోదీ అన్నారు. పాకిస్తాన్ కాల్పులు జరిపితే, భారత్ మిస్సైల్స్తో దాడి చేస్తుందని భారత ప్రధానమంత్రి మోదీ గట్టి సందేశం ఇచ్చారు. మళ్లీ పాక్ కాల్పులకు తెగబడితే.. ధీటుగా స్పందించాలని భారత ఆర్మీని ప్రదాని మోదీ ఆదేశించారు. అటు నుంచి గోళీ మన దేశంలోకి వస్తే.. ఇటు నుంచి మిస్సైల్స్ను వదలండి అని ఆదేశించారు

ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ పాక్ మా దేశంపై దాడి చేస్తే.. తిరిగి అటాక్ చేస్తామని జేడీ వాన్స్ కు ప్రధాని స్పష్టం చేశారు. తమ సంయమనం బలహీనత కాదని.. భారతదేశ భద్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ ఆయనతో చెప్పారు. భూమి ఉగ్రవాదం లేకుండా చేయాలని జేడీ వాన్స్ కు తెలియజేశారు. ప్రస్తుతం సీజ్ ఫైర్ లో భాగంగా సహనంతో ఉన్నామని, కానీ ఈ సారి పాక్ దాడి చేస్తే తమ వైపు నుంచి సమాధానం తీవ్రంగా ఉంటుందని అన్నారు. పాక్ ఏదైనా చేయాలని చూస్తే ఈ సారి విధ్వంసమేనని ప్రధాని మోదీ తెలియజేశారు.

దే. ఈ సందర్భంగా అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ కాల్ చేయడం చర్చనీయాంశమైంది. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో భారత్ –దాయాది దేశం పాకిస్థాన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరుగుతున్న క్రమంలో జేడీ వాన్స్ ఫోన్ చేసి ప్రధానితో మాట్లాడారు. అయితే దీనికి కాసేపటి క్రితమే పీవోకే విషయంతో తమ వైఖరి మారేది లేదని ప్రధాని మోదీ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. యుద్దంలో పాకిస్థాన్ దారుణంగా ఓడిపోయిందని కూడా ప్రధాని వ్యాఖ్యానించారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో భారత్ రాజీపడే ప్రసక్తే ఉండదని ప్రధాని మోదీ చెప్పారు. దీనికి ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని కూడా అమెరికాకు పరోక్షంగా చెప్పేశారు. పీవోకే తమదేనని.. ఇందులో ఎవరు జోక్యం అవసరం లేదని ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ సందేశాలు పంపారు. ఇక, పీవోకేను తమకు అప్పగించడం ఒక్కటే పాకిస్తాన్ కు ఉన్న గత్యంతరం అని మోదీ తెగేసి చెప్పిన విషయం తెలిసిందే.

మొత్తానికి ప్రధాని మోదీ వ్యాఖ్యలను బట్టి.. భారత్ %–% పాకిస్తాన్ విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం తమకు అవసరం లేదని అన్నట్లుగా తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని.. అది సాధారణంగా జరుగుతూనే ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఇది పాకిస్తాన్, అలాగే ప్రపంచం కూడా ఈ విషయాన్ని పరిగణించాలని అన్నట్లు తెలుస్తోంది. పాక్ తో చర్చలు జరపాలంటే ఇండియాపై దాడి చేసిన టెర్రరిస్టులను అప్పగించి చర్చలకు రావాలని ప్రధాని మోదీ అన్నారు. అంటే ఉగ్రవాదంపై ప్రధాని ఎంతో సీరియస్ గా ఉన్నారో అర్థం అవుతోంది.భారత్ %–% దాయాది దేశం పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ప్రధాని స్పందన ఏంటి..? అని చూస్తున్న తరుణంలో.. యూఎస్ వైస్ ప్రెసిడెంట్ వాన్స్ తో మోదీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

# గీత దాటితే తాట తీస్తాం

■ ప్రధాని మోడీతో త్రివిధ దళాధిపతులు ■ కాల్పుల విరమణ తర్వాత ఉద్రిక్తతలపై చర్చ ■ బాంబు పేలుళ్లు, కాల్పులు, హైజాక్స్, సైబర్ .. బయో కెమికల్ అటాక్స్ పలు అంశాలపై వివరణలు ■ అన్నీ అన్నీ ఉగ్రదాడుల కిందే లెక్కగా పరిగణిస్తామన్న అధికారులు ■ టెర్రర్ అటాక్స్ ఎట్టి పరిస్థితులనూ సహించేదన్న ప్రధాని మోడీ ■ శత్రుదేశం తుపాకి వాడితే మీరు మిసైల్తో సమాధానం ఇవ్వండని సూచన



న్యూఢిల్లీః భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ అనంతరం.. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివిధ దళాధిపతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ హాజరయ్యారు. ఆపరేషన్ సింధూర్, కాల్పుల విరమణ అంశంతో పాటు.. భారత్–పాక్ సైనికాధికారుల సమావేశం, సరిహద్దు భద్రత, సైనిక సన్నద్ధతపైనా చర్చించారు కాల్పుల విరమణ తర్వాత ఉద్రిక్తతలపై చర్చిస్తున్నారు. పాక్ కవ్వింపు చర్యలను ప్రధానికి వివరించినట్లు సమాచారం.

భారత్ పాక్ మధ్య యుద్ధం ఆరినట్లుగా కనిపించడంలేదు. తాజాగా ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడి ఐఏఎఫ్ వెల్లడించింది. భారత్ పాక్ మధ్య గొడవకు అసలు కారణం ఏంటి? దీని ముగింపు ఎక్కడ? గతం తాలూకూ.. అనుభవాలు మనకేం చెబుతున్నాయి? ఇకనైనా పాక్ ఈ యుద్ధాన్ని ముగిస్తుందా? ఇక నుంచి ఒక లెక్క. ఇకపై మరో లెక్కగా భావించడానికి వీల్లేదా? హ్యావే లుక్..

మరికొన్నాళ్లు పోతే మొత్తానికే మోసం వస్తుందన్న భయం ఉగ్రవాదులకు భారత్ రెడ్ లైన్. గీత దాటితే తాట తీస్తామన్న భారత్. ప్రతి ఉగ్ర చర్యనూ యుద్ధంగానే చూస్తామని ప్రకటన. బాంబు పేలుళ్లు, కాల్పులు, హైజాక్స్, సైబర్ అటాక్స్.. బయో కెమికల్ అటాక్స్.. అన్నీ ఉగ్రదాడుల కిందే లెక్క. ఉగ్ర చర్యలకు తగిన విధంగా స్పందించాలని తేల్చి చెప్పిన భారత్. టెర్రర్ అటాక్స్ ఎట్టి పరిస్థితులనూ సహించేది లేదని వార్నింగ్. ఇకపై ఏ చిన్న టెర్రర్ అటాక్ జరిగినా యుద్ధం తప్పదన్న భారత్. ఇవీ ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్ 2 లోని కాల్పుల విరమణ ఒప్పందం తాలూకూ బ్రేకింగ్స్.

ఇండియా లక్ష్యం యుద్ధం కాదు. ఉగ్రమూకల పనిపట్టడమే. ఉగ్రదాడులు చేయాలంటే భయపడే పరిస్థితి తేవడమే. ఆపరేషన్ సిందూర్ ఆ పనిని విజయవంతంగా పూర్తిచేసింది భారత్. ఉగ్రమూలాలను తుంచేసిందా..? అంటే.. అది ఎవరూ చెప్పలేరు. అయితే%ా% పాకిస్తాన్లోని ఉగ్రశిబిరాలను మాత్రం ధ్వంసం చేసింది. భారత్పై జరిగిన ఉగ్రదాడులు కీలకంగా వ్యవహరించిన ముష్కరులను మట్టుబెట్టింది. పెహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు గట్టిగానే బుద్ధి చెప్పింది. అనుకున్న లక్ష్యం చేరుకున్నాం.. ఇంకా పొడిగించడం ఎవరికీ మంచిది కాదని భావించిన భారత ప్రభుత్వం.. శాంతి మార్గంలో వెళ్లింది. కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించింది.

సీజ్ ఫైర్కు ఒప్పుకున్నా.. ఉగ్రవాదంపై భారత వైఖరి మారదని.. విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. ఉగ్రవాదంపై మరింత కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన కాల్పుల విరమణన జరిగిందన్నారు.

ఇక.. భారత్ దెబ్బకు పాకిస్థాన్కు దిమ్మతిరిగింది. భారత్తో పెట్టుకుని భారీగా నష్టపోయింది. యుద్ధం వస్తే.. ఇండియా ముందు నిలబడే పరిస్థితి కూడా లేదు దాయాది దేశానికి. నాలుగు రోజుల్లోనే కోలుకోలేనంతగా దెబ్బతింది. భారత్ పూర్తిస్థాయిలో యుద్ధానికి దిగివ.. పాకిస్తాన్ నామరూపాలు లేకుండా పోతుంది. ఆ విషయాం ఆ దేశానికి కూడా తెలుసు. అందుకే.. కవ్వింపు చర్యలకు దిగినా%ా% చివరికి కాళ్లబేరానికి వచ్చింది.

భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినా%ా% పాకిస్తాన్ ఇప్పట్లో కోలుకోలేదు. భారత్ నుంచి సింధూ జలాలు వెళ్లవు. దీంతో.. ఆ దేశానికి నీటి కటకట తప్పదు. వాణిజ్య ఒప్పందం రద్దు, సరిహద్దుల మూసివేతతో%ా% నిత్యవసరాలు, మెడిసిన్ వంటివి భారత్ నుంచి వెళ్లవు. ఈ పరిస్థితి చక్కబడలన్నా.. భారత్ దాడులతో ధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మించుకవాలన్నా.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాకిస్థాన్కు కష్టమే.

**భారత్–పాక్ మధ్య హాట్లైన్లో చర్చలు..**

అయితే.. సోమవారం భారత్–పాక్ మధ్య హాట్లైన్లో చర్చలు జరగనున్నాయి. రెండుదేశాల మిలటరీ ఆపరేషన్స్ అధికారులు పాల్గొననున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతలు తగ్గించడం.. పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. కాల్పుల విరమణపై శనివారం భారత్–పాక్ మధ్య ఒప్పందం కుదిరింది. అనంతరం శనివారం రాత్రి, పాకిస్తాన్ అవగాహన నిబంధనలను ఉల్లంఘించిందని భారతదేశం ఆరోపించింది.. ఉల్లంఘనలను పరిష్కరించడానికి.. పరిస్థితిని "తీవ్రత %–% బాధ్యతతో" నిర్వహించడానికి "తగిన చర్యలు" తీసుకోవాలని పాక్ ను కోరింది. అంతేకాకుండా.. పాక్ కాల్పులకు తెగబడితే.. ధీటుగా స్పందించాలని ఆర్మీని ఆదేశించింది.. అయితే.. అప్పటి నుండి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి.. ఈ క్రమంలో ప్రధాని మోదీ అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు.

# ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్'

### 100 మంది టెర్రరిస్టులను చంపేశాం.. పక్కా ప్లాన్ తో అటాక్ చేశాం - ఆపరేషన్ తీరును వివరించిన భారత త్రివిధ దళాలు

న్యూఢిల్లీ : ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని భారత సైన్యం వెల్లడించింది. తాము చేపట్టిన ఆపరేషన్లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్లో 5, పాక్లోని 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు తెలిపింది.




**పాకిస్థాన్ వణికిపోయింది: రాజీవ్ ఘాయ్ :** "పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరైన రీతిలో జవాబు చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాం. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. ఆ దాడులతో పాకిస్థాన్ వణికిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడింది. అనంతరం తగిన మూల్యం చెల్లించుకుంది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్లో 1999 ఇండియన్ ఎయిర్లైన్స్ ఫ్లైట్ ఐసీ 814 హైజాక్ ఘటన, 2019లో పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు హతమయ్యారు. వీరిలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు" అని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

**40 మంది పాక్ సైన్యం మృతి! :** "ఈ నెల 8, 9వ తేదీ రాత్రి భారత్పై గగనతల దాడికి పాకిస్థాన్ యత్నించింది. డ్రోన్లు, మానవరహిత విమానాలు మనవైపు దూసుకొచ్చాయి. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది.పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు నిర్వహించాం.గగనతలం నుంచి భూతలంపై ఉన్న లక్ష్యాలనుఛేదించాం. లక్ష్యాల సాధనలో భారత్వైపు ఎలాంటి నష్టం లేకుండాదాడులు చేశాం. భారత్వైపు వచ్చిన ప్రతిడ్రోన్ను నిర్వీర్యం చేశాం"

**పర్యవసానాలు రుచిచూపించాం :** "భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో సైన్యం పాక్కు స్పష్టమైన సందేశం ఇచ్చాం. పాక్ దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పర్యవసానాలు ఎదురవుతాయో చూపించాం. సైన్యం, వాయుసేన చర్యలకు అనుబంధంగా అరేబియా సముద్రంలో నౌకాదళం సర్వసన్నద్ధంగా ఉంది. కశ్మీర్ నుంచి గుజరాత్ వరకు సరిహద్దు నగరాలపై డ్రోన్ దాడులకు యత్నించింది. గుంపులు గుంపులుగా డ్రోన్లతో దాడులకు యత్నించింది" అని త్రివిధ దళాల అధికారులు పేర్కొన్నారు.

**మళ్లీ దాడులు చేస్తే..**"పాక్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాం. అయినా కొన్ని గంటల్లోనే మళ్లీ డ్రోన్ దాడులు కొనసాగించింది. ఇదే పరిస్థితి నేడు కొనసాగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయి. ఉల్లంఘనలపై దీటుగా స్పందించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు సైన్యాధ్యక్షుడు పూర్తి అధికారాలు ఇచ్చారు" అని డీజీఎంవో అధికారి స్పష్టం చేశారు."లాహోర్, గుజ్రన్వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశాం. డ్రోన్ల దాడుల సమయంలో పాకిస్థాన్ పౌరవిమానాలనూ ఆకాశంలోకి అనుమతించింది. పరిస్థితి గమనిస్తూ.. కచ్చితమైన లక్ష్యాలతో పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నాం" అని డీజీఎంవో స్థాయి అధికారులు పేర్కొన్నారు. పాకిస్తాన్ భూభాగంలో ఉన్న బహవల్పూర్, మురిడ్కేలలోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలను భారత్ వాయుసేనకు కేటాయించారు. లక్ష్య వ్యవస్థలను క్షుణ్ణంగా విశ్లేషించిన తర్వాత, సమర్థవంతంగా గాలి నుండి ఉపరితల గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించి ఖచ్చితమైన దాడులు చేసామని ఎయిర్ మార్షల్ ఎకె భారతి తెలిపారు. మిగిలిన ఉగ్రవాద స్థావరాలను సైన్యం లక్ష్యంగా చేసుకున్నట్లు భారత సైన్యం తెలిపింది.పాకిస్థాన్ నుంచి పదే పదే వైమానిక దాడులు జరిగాయి. అవన్నీ తిప్పికొట్టాం. మే 7 – 10 మధ్య నియంత్రణ రేఖ వెంబడి ఫిరంగి, చిన్న ఆయుధాల కాల్పుల్లో దాదాపు 35 నుండి 40 మంది పాకిస్తాన్ ఆర్మీ సిబ్బంది మరణించారని సమాచారం అని డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు.

# గుండె బరువెక్కింది-చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి
మురళీ నాయక్ కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'వీర జవాన్ మురళీ నాయక్ కు అంతిమ వీడ్కోలు పలుకుతున్నాను. ఒక్కగానొక్క కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల శోకంతో నా గుండె బరువెక్కింది. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరవీరుడు మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇస్తాం. 5 ఎకరాల సాగుభూమితో పాటు... 300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం. అదే విధంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం. మురళీ నాయక్ నేడు మన మధ్య లేకపోయినా.... ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎప్పుడూ స్ఫూర్తి రగిలిస్తునే ఉంటుందని తెలుపుతూ నివాళి ఘటిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**"కన్నీళ్లు పెట్టుకున్న పవన్, లోకేశ్.. వీడియో వైరల్ "**

అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మురళీ నాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తీవ్ర భావోద్వేగంతో ఉన్న మురళీ నాయక్ కుటుంబాన్ని పవన్ ఓదార్చారు. వాళ్లకు ధైర్య చెప్పారు. ఈ క్రమంలో పవన్ కూడా కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడి వారిని కలిచివేసింది. మంత్రి నారా లోకేశ్ కూడా మురళీ నాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. జవాన్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. %భాశీఫవతీవ దీఎ% ఇక మురళీ నాయక్ భౌతిక కాయం తరలించే సమయంలో రాష్ట్ర మొత్తం శోక సంద్రంలో మునిగిపోయింది. జవాన్ కు నివాళిగా జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి కూడలిలో వేల సంఖ్యలో ప్రజలు చేరుకుని పూలతో వీడ్కోలు పలికారు. మంత్రి సవిత పర్యవేక్షణలో ప్రజలు భారీ కాన్వాయ్గా ఏర్పడి, జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తూ భౌతికకాయాన్ని తరలించారు. దీంతో బెంగళూరు నుంచి కళ్లితండాకు 90 నిమిషాల ప్రయాణం 8 గంటలు పట్టింది.



ఐ

# ముందుగానే నైరుతి పవనాలు

**వాతావరణ శాఖ ప్రకటన**

**సోమవారం పలు మండలాల్లో వడగాల్పులు**



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది. ఒక వైపు ఎండ.. మరో వైపు వర్షాలు ప్రభావం చూపుతున్నాయి. కాగా, తాజాగా వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో ఐఎండీ చల్లని కబురు చెప్పింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళను తాకనున్నాయి. ఈ నెల 27న కేరళకు వస్తాయని ఐఎండీ ప్రకటించింది. 13వ తేదీన దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం, నికోబార్ దీవులలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వెల్లడించింది. మారుతున్న వాతావరణం ఏపీ, తెలంగాణలో రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 27న రుతు పవనాలు కేరళ తాకనుండటంతో పాటుగా వర్షాలు బాగా కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.గత 20 ఏళ్లలో 2015లో మినహా 2005-2024 మధ్య కేరళకు నైరుతి రుతుపవనాల ఆగమనానికి సంబంధించి ఐఎండీ అంచనాలు తప్పలేదు. తాజా అంచనా ప్రకా రం నైరుతి రుతుపవనాలు పురోగమిస్తున్నందున ప్రస్తుత వేసవి ఎండలు, వడగాడ్పుల నుంచి ప్రజలకు త్వరలో ఉపశమనం లభించనున్నది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1 నుంచి వారం రోజుల వ్యవధిలో కేరళను తాకనున్నాయి. ఆ తర్వాత వారం, పది రోజుల్లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాకు విస్తరిస్తాయి. రుతుపవనాలు కేరళను తాకినప్పటి నుంచి ఏపీలో వాతావరణం మారుతుంది. విస్తారంగా వర్షాలు జూన్ మూడో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయి. ఈ ఏడాది నాలుగు రోజులు ముందే రుతుపవనాలు రానున్నందున వచ్చే నెల రెండో వారం నుంచే వర్షాలు పుంజు కునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్లో సాధారణం కంటే ఎక్కువ (104 శాతం) వర్షపాతం నమోదవుతుందని గత నెలలోనే వాతావరణ శాఖ ప్రకటించింది. ఇక, రాష్ట్రంలో ఆదివారం 41-43.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి జిల్లాలో 11 మండలాలు, అనకాపల్లి జిల్లాలో 8 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, అల్లూరి, అనకాపల్లి, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని 30 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని తెలిపింది.! రానున్న రెండు రోజులు మరోవైపు అక్కడక్కడా పిడుగులతో కూడిన ఆకస్మిక వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. సోమవారం 24 మండలాల్లో తీవ్రంగా, 57 మండలాల్లో మోస్తరు వడగాడ్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం తిరుపతి జిల్లా రేణిగుంలో 41.7 డిగ్రీలు, విజయనగరంలో 41.1, తూర్పుగోదావరి జిల్లా మురమండలో 41, అన్నమయ్య జిల్లా కంభాలకుంటలో 40, కడప జిల్లా మద్దూరు, ప్రకాశం జిల్లా మేకలవారిపల్లిలో 40.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఈడీ తరహాలో ఆస్తులఅటాచ్

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్ వార్నింగ్!**



హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరించారు. హైడ్రా పోలీస్స్టేషన్లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

# ఏపేలో నామినేటెడ్ పదవుల భర్తీ




ఏపే స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి. ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులోభాగంగా 22 మందిని వివిధ సంస్థలకు ఛైర్మన్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. అందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరన తర్వాత.. పలు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం పలు నామి నేటెడ్ పోస్టులను భర్తీ వివరాలు ఇవి.

1. ఆంధ్రప్రదేశ్ ఇన్ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ బోర్డు ఎ డా. జెడ్. శివ ప్రసాద్ ఎ నెల్లూరు సిటీ ఎ టీడీపీ
2. ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ఎ ఎస్. రాజశేఖర్ ఎ కుప్పం ఎ టీడీపీ
3. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ %ం% బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎ సుగుణమ్మ ఎ తిరుపతి ఎ టీడీపీ
4. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు ఎ వెంకట శివుడు యాదవ్ ఎ గుంతకల్ ఎ టీడీపీ
5. ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఎ వలవల బాబ్జీ ఎ తాడేపల్లిగూడెం ఎ టీడీపీ
6. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ బురుగుపల్లి శేషారావు ఎ నిడదవోలు ఎ టీడీపీ
7. ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఎ పితల సుజాత ఎ భీమవరం ఎ టీడీపీ
8. తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎ దివాకర్ రెడ్డి ఎ తిరుపతి ఎ టీడీపీ
9. ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ) ఎ వాణి వెంకట శివ ప్రసాద్ పెన్నుబోయిన ఎ ఏలూరు ఎ టీడీపీ
10. ఆంధ్రప్రదేశ్ ఎన్ఆర్టీ సొసైటీ డా. రవి వేమూరు ఎ తెనాలి ఎ టీడీపీ
11. ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎ మలేపాటి సుబ్బా నాయుడు ఎ కావలి ఎ టీడీపీ
12. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఎ కె.ఎస్. జవహర్ ఎ కొవ్వూరు (ఎస్సీ) ఎ టీడీపీ
13. ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య ఎ పెదిరాజు కొల్లు ఎ నరసాపురం ఎ టీడీపీ
14. ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఎ పేరేపి ఈశ్వర్ ఎ విజయవాడ ఈస్ట్ ఎ టీడీపీ
15. ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఎ మల్లెల ఈశ్వరరావు ఎ గుంటూరు వెస్ట్ ఎ టీడీపీ
16. ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య ఎ ఆకాసపు స్వామి ఎ తాడేపల్లిగూడెం ఎ టీడీపీ
17. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ (%ూూా-ూ×ణజ%) ఎ లీలకృష్ణ ఎ మండపేట ఎ జనసేన పార్టీ
18. ఆంధ్రప్రదేశ్ లైవ్స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఎ రియాజ్ ఎ ఒంగోలు ఎ జనసేన పార్టీ
19. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఎ డా. పసుపులేటి హరి ప్రసాద్ ఎ తిరుపతి ఎ జనసేన పార్టీ
20. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ ఎ సోల్ల బొజ్జి రెడ్డి ఎ రంపచోడవరం ఎ భారతీయ జనతా పార్టీ
21. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఎ డా. రాయపాటి శైలజా ఎ అమరావతి జేఏసి
22. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఎ ఆలపాటి సురేష్ ఎ అమరావతి జేఏసి

# శైవం విలసిల్లిన పవిత్ర భూమి... తమిళనాడు

**ద్రావిడ మూలాలు దక్షిణాది అంతటా ఉన్నాయి**
**పొత్తు రాజకీయాలు భవిష్యత్తులో అవసరం అని నమ్ముతాను**
**అన్ని వర్గాలను కలుపుకొని ఐక్యంగా ముందుకు వెళ్ళాలి**
**ఎంజీఆర్ , జయలలిత గహయాంలలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం**
**ప్రజల క్షేమం, శ్రేయస్సే రాజకీయ పార్టీల అంతిమ లక్ష్యం కావాలి**
**తమిళనాడు నాయకులు, ప్రజా సంఘాలు, విభిన్న వృత్తుల నిపుణుల సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులుపవన్ కళ్యాణ్ వెల్లడి**
**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



'రాజకీయం అంటే బాధ్యత... అధికారం అంటే ప్రజా క్షేమాన్ని ఆలోచించే మార్గం అని మొదటి నుంచి నేను నమ్ముతాను. అదే భావనతో జనసేన పార్టీని స్థాపించాను. ఓట్లు, సీట్లు లెక్కలు వేసుకోకుండా ప్రజలకు మేలు చేసే దారిలో ముందుకు వెళ్లాం. ప్రజలు అర్థం చేసుకొని ఆశీర్వదించారు. తమిళనాడు ప్రజలకు మేలు చేసే విషయాల్లో అవసరమైన తోడ్పాటు ఇస్తామ'ని జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేకూరాలంటే బలమైన నాయకత్వం ఉండాలనీ, వారి శ్రేయస్సు కోరే నాయకులు అవసరమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా తమిళనాడు ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు.

శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో తమిళనాడుకి చెందిన సీనియర్ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నాయకుడు, కె.ఎస్.రాధాకృష్ణన్ ఆధ్వర్యంలో ప్రముఖ తమిళ రచయిత, పబ్లిషర్ మరవన్ పులవు కె.సచ్చిదానందన్, ఎంజీఆర్ మనవ డు సత్య రాజేంద్రన్ తదితరులతో కూడిన బృందం పవన్ కల్యాణ్ గారితో సమావేశమైంది. ఈ ఆత్మీయ సమావేశంలో తమిళదనాడుకు చెందిన విద్యావంతులు, ప్రజా సంఘాలు, నిపుణులు, విభిన్న వృత్తుల్లోని నాయకులు ఈ బృందంలో ఉన్నారు. తమిళనాడులో వర్తమాన రాజకీయ, పాలనాపరమైన పరిస్థితులు, ఆ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సంస్కృతి, ధర్మ పరిరక్షణ తదితర అంశాలు చర్చకు వచ్చాయి.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ "నాకు మొదటి నుంచి తమిళనాడు అంటే ప్రత్యేకమైన అభిమానం. శైవం విలసిల్లిన పవిత్ర భూమి. మురుగన్ క్షేత్రాలు కొలువైన నేల. ఆ ధార్మిక శక్తి అక్కడి మట్టిలో ఉంది కాబట్టే సమస్యపై పోరాడే తెగువ ఉంటుంది. ద్రావిడ మూలాలు దక్షిణాది అంతటా విస్తరించి ఉన్నాయి.

తమిళనాడులోని కీలకమైన సమస్యలపై చర్చించడంతోపాటు, వాటి పరిష్కారం కోసం ఐక్యంగా ఎలా ముందుకు వెళ్లాలనేది కీలకం. తమిళనాడు ప్రాంత సమస్యలు, ఇతర సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి. వీటి పరిష్కారానికి జనసేన తన వంతు తోడ్పాటును అందిస్తుంది.

౧ బలమైన నాయకత్వం ఉంటే ప్రజలు భద్రంగా ఉంటారు

ఏ ప్రాంతంలో అయినా బలమైన నాయకత్వం ఉండాలి. అప్పుడే ప్రజల్లో సైతం భద్రంగా ఉన్నామనే భావన కలుగుతుంది. ఈ రోజు ఆపరేషన్ సిందూర్ ద్వారా మనం ఎంతటి శక్తిసామర్థ్యాలతో ఉన్నామో ప్రపంచం గుర్తించింది. అందుకు దేశానికి బలమైన నాయకత్వం ఉండటమే. వేర్వేరు అభిప్రాయాలు, విభిన్న జాతులు ఉన్నా ఐక్యత అనేది చాలా అవసరం. సమాజంలో ఐక్యత ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమవుతుంది.

పురచ్చి తలైవర్ ఎంజీ రామచంద్రన్ పురచ్చి తలైవి జయలలిత హయాంలలో శాంతిభద్రతలకి అధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా ఉపేక్షించేవారు కాదు. వారిపై గూండా యాక్ట్ పెట్టేవారు. తమిళనాడు సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు. యుద్ధ కళలకు కేంద్రం. అలాంటి తమిళనాడు ఎల్లపుడూ శాంతిభద్రతలతో విరాజిల్లాలి. సమూహంలో వచ్చే బలమైన కాంక్షే సిద్ధాంతంగా మారుతుంది. సమాజంలో ఐక్యత ఉన్నపుడే ఏ సమస్య అయినా పరిష్కారమవుతుంది. ఎంజీఆర్ ఎప్పుడూ భిన్నత్వంలో ఏకత్వం, సామాజిక ఐక్యతలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. దాన్ని మళ్లీ తమిళనాడులో తీసుకురావాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆ స్ఫూర్తిని కొనసాగించాలి.

**౦ఎన్నో విశిష్టతల సమాహారం ద్రావిడ భూమి**

ధర్మం ఎప్పుడూ ఐక్యతను కోరుకుంటుంది. సమాజంలో, వ్యక్తుల మధ్య ఐక్యతను చాటుతుంది. అలాగే ఎన్నో విశిష్టతల సమాహారం ద్రావిడ భూమి. ఇక్కడ భిన్నమైన ఆచారవ్యవహారాలు, విలువైన సంప్రదాయాలు భారతదేశపు ఆస్తి. అవి మన మూల సంపద. తిరువళ్ళువార్ నడిచిన నేల ఇది. ధర్మం ఎప్పుడూ - సమాజ క్షేమాన్ని, ప్రజా శ్రేయస్సునీ, రాజు యశస్సునీ కాంక్షిస్తుంది. తిరువళ్ళువార్ తిరుక్కురళ్ లో ధర్మం విశిష్టతను చెప్పారు.

ప్రజాస్వామ్యంలో సమస్యలపై పోరాడటానికి ధైర్యమే కవచం కావాలి. అప్పుడు వ్యవస్థలు కూడా దిగి వస్తాయి. ఏ రాష్ట్రంలో అయినా స్థిరమైన నాయకత్వం కావాలంటే ఎన్నికల్లో ఓట్ల చీలికను అరికట్టడం చాలా ముఖ్యం. దేశ అభివృద్ధికి బలమైన పొత్తు రాజకీయాలు అవసరం భవిష్యత్తులో ఉందని నేను నమ్ముతాను. అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# కేంద్ర హిందీ సలహా సంఘం సభ్యునిగా ఆచార్య యార్లగడ్డ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి
కేంద్ర వైద్య మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న హిందీ సలహా సంఘం పునర్నిర్మాణానికి సంబంధించి కీలక నియామకాలు చోటు చేసుకున్నాయి. పద్మభూషణ్ పురస్కార గ్రహీత, సాహిత్య విమర్శకుడు, ప్రఖ్యాత రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ సంఘానికి సభ్యునిగా ఎంపికయ్యారు. హిందీ సలహా సంఘం కేంద్ర మంత్రిత్వ శాఖల హిందీ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తూ, భాషా పరంగా సమతుల్యతకు దోహదపడే విధంగా పని చేస్తుంది. ఇందులో మొత్తం పదిహేడు మంది సభ్యులు ఉండగా, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాత్రమే దక్షిణ భారతదేశం నుంచి ఎంపిక కావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. భాషా భిన్నతలు గల దేశంలో, దక్షిణాది రాష్ట్రాల హిందీ మద్దతుదారుల జ్ఞానం, అనుభవం కూడా కేంద్ర సంస్థల్లో ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. యార్లగడ్డ నియామకం ఈ కోణంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. ఆచార్య యార్లగడ్డ హిందీ భాషా అభివృద్ధికి చేసిన కృషి సుపరిచితమే. అటు తెలుగులో, ఇటు హిందీలో అత్యున్నత ప్రతిభను ప్రదర్శించే సాహితీవేత్తగా ఆయనకు దేశవ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఆయన చేసిన సాహితీ సేవలకుగాను పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి అత్యున్నత పురస్కారాలు లభించాయి. ఈ నియామకం మూడేళ్ల కాలానికి వర్తిస్తుంది. ఈ వ్యవధిలో హిందీ పరిపాలనా వ్యవస్థలలో సమగ్రత, ప్రాంతీయ భాషలతో మైత్రి, హిందీ కార్యక్రమాలలో సమగ్ర మానవ వనరుల వినియోగానికి సంబంధించి యార్లగడ్డ సలహాలు దిశానిర్దేశకంగా పని చేయనున్నాయు. ఈ సంఘంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సభ్యత్వం దక్షిణాది రాష్ట్రాల మేధస్సుకు వచ్చిన గౌరవమే కాక, భాషా సమరసతకు దోహదపడే శుభ సంకేతంగా భావించవచ్చు.

# తిరుపతిలో ఘనంగా గంగమ్మ జాతర..

**అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ!**



తిరుపతిలో గంగ జాతర ఘనంగా కొనసాగుతోంది. రాష్ట్ర పండడగా జరుపుకునే ఈ గంగ జాతర ప్రతి యేటా మే నెలలో వస్తుంది. ఏడు రోజుల పాటు తిరుమల వెంకటేశ్వర స్వామికి సోదరిగా భావించబడే గంగమ్మ దేవిని తాతయ్యగుంటలో ఉన్న గంగమ్మ దేవాలయంలో భక్తులు పూజిస్తారు. ఇక్కడి అమ్మవారికి టీటీడీ ప్రతియేటా సారె సమర్పిస్తోంది. ఈ సారి టీటీడీ తరపున ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె శ్యామల రావు అమ్మవారికి సారెను సమర్పించారు.ప్రతి ఏడాది మే నెలలో జరిగే ఈ జాతర కోసం టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. జాతరకు చాటింపు వేసి పొలిమేర్లను అష్టదిగ్బంధనం చేయడంతో తిరుపతి మొత్తం జాతర సంబరం ప్రతి ఇంటా కనిపిస్తోంది. తిరుమల వెంకటేశ్వర స్వామికి సోదరిగా భావించబడే గంగమ్మ దేవిని తాతయ్యగుంటలో గంగమ్మ దేవాలయంలో పూజిస్తారు. గంగ జాతరలో వేషాలదో ప్రత్యేకత. భక్తులు చిత్ర విచిత్ర వేషాలతో అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడి ఆనవాయితీ. అంతే కాదు బూతులు తిడుతూ అమ్మవారికి మొక్కులు చెల్లించడం మరో స్పెషల్. ఇలా జాతరలో పౌరాణిక చారిత్రక వేషాలతో పాటు సాంఘిక వేషాలు వేసి అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారు భక్తులు. గంగమ్మను శ్రీవారి సోదరిగా భావించే టీటీడీ ప్రతియేటా అమ్మవారికి సారెను సమర్పిస్తుంది. ఈ సారి టీటీడీ తరపున ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె శ్యామల రావు అమ్మవారికి సారెను సమర్పించారు. ఏటా అమ్మవారికి టిటిడి సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. జాతరలో ఈ నెల 13 న అర్ధరాత్రి కీలక ఘట్టంగా గంగమ్మ విశ్వరూప దర్శన మిస్తారు. వేలాది మంది భక్తుల మధ్య అమ్మవారి మట్టి ప్రతిమకు పూజలు నిర్వహించనున్న కైకాల వంశస్థులు పేరంటాల వేషంలో చెంప నరకడం ద్వారా జాతర ముగుస్తుంది.

# రేపు పాలీసెట్-2025 పరీక్ష

**నిర్వహణకు సర్వం సిద్ధం.. ఒక్క నిమిషం ఆలస్యం అయిన 'నో ఎంట్రీ'**



హైదరబాద్ : పాలిటెక్నిక్ ఎంట్రన్స్-2025 (పాలీసెట్ 2025) పరీక్షను రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలోని 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా.. వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై మే 13వ తేదీ (మంగళవారం) రోజున ఉ. 11.00 గం. నుండి మ. 1.30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుటకై నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యబడ్డాయి.

కాబట్టి విద్యార్థులు ఉ.10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని ఓఎంఆర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. విద్యార్థులు తమ వెంట హెచ్బి బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావలెను. పరీక్ష ప్రారంభం అయిన (ఉ 11.00 గం.) తరువాత ఒక్క నిమిషం ఆలస్యం అయిన అభ్యర్థిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించబడరు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో, ఐడి ప్రూఫ్ (ఆధార్ కార్డు) తెచ్చుకోవలెను. అలాగే పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవు.

ఇక ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది. వ్యవసాయం, ఉద్యానవన, వేటరినరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎస్బి టిఈటి టిజి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్ కై %ూూజజు జుఇఖఎ% సెంటర్ లొకేటర్ టాబ్ ని తెరవండి.

# కాల్వల మరమ్మతులపై సందేహాలు

**కృష్ణాడెల్టాలో పేరుకుపోయిన తూడు, గుర్రపు డెక్క - అధికారులు పంపిన ప్రతిపాదనలకు లభించని ఆమోదం**
**వేసవి ముగిస్తుంది. నైరుతి రుతుపవనాలు వచ్చేస్తున్నాయి. - ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి.**



కృష్ణాడెల్టాలో కాల్వలు, డ్రెయిన్లు అధ్వానంగా మారాయి. వీటిల్లో తూడు, గుర్రపుడెక్క పెద్దఎత్తున పేరుకుపోయింది. నిర్వహణ పనులకు ప్రభుత్వం ఆమోదం తెలపకపోవడం సమస్యగా మారింది. అధికారులు రెండు నెలల క్రితం పంపిన ప్రతిపాదనలకు ఇప్పటికీ ఆమోదం లభించలేదు. సకాలంలో నీరు విడుదల చేసినా కాల్వల ఎగువ ప్రాంతాలకు మాత్రమే నీరు అందుతుందని, శివారు భూముల్లో నాట్లు వేయడానికి ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

బందరు కాల్వ 1.51 లక్షల ఎకరాలకు, కృష్ణా ఈస్టన్ డెల్టా కెనాల్ (కెఇబి) 1.38 లక్షల ఎకరాలకు, ఏలూరు కాల్వ 0.56 లక్షల ఎకరాలకు, రైవస్ 2.17 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాయి. మొత్తం డెల్టాలోని 5.62 లక్షల ఎకరాలకు ప్రధాన కాల్వలు, వాటి ఉప కాల్వల ద్వారా సాగునీరు అందుతోంది. అయితే ఈ ఏడాది సకాలంలో కాల్వలు, డ్రెయిన్ల నిర్వహణా పనులు పూర్తి చేయకపోవడంతో రైతులు ఆందోళన చెబుతున్నారు. వీటి పనులకు ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదు. కెసి డివిజన్లో 144 పనులకు రూ.7.48 కోట్లు, కెఇ డివిజన్లో 121 పనులకు రూ.8.45 కోట్లు, స్పెషల్ డివిజన్లో 15 పనులకు రూ.1.30 కోట్లు, డ్రెయిన్లపై 304 పనులకు రూ.తొమ్మిది కోట్ల మేర ప్రతిపాదలను జనవనరుల శాఖ రెండు నెలల క్రితం ప్రభుత్వానికి పంపింది. అయితే ఆ ప్రతిపాదలను ప్రభుత్వం ఇప్పటికీ ఆమోదించలేదు.

**నామినేషన్ పద్ధతిలో పనులు !**

ప్రస్తుత సీజన్ జూన్లో పంటల సాగుకు నీరు విడుదల చేసేలా చూస్తామని ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. కాల్వల నిర్వహణ పనులకు వేసవి కాలం అనుకూలమైనది. అయితే మే 10వ తేదీ వచ్చినా కాల్వల మరమ్మతులకు ఆమోదం లభించలేదు. మొత్తం రూ.26.23 కోట్ల విలువైన పనులకు ఎటువంటి టెండర్లూ పిలవడం లేదు. ప్రజాప్రతినిధులు సూచించిన వారికి నామినేషన్ పద్ధతిలోనే కేటాయిస్తున్నారు.

కాల్వలకు నీరు విడుదలవ్వక ముందు, వర్షాలు కురువక ముందు పనులు పూర్తి చేస్తే ఆ పనుల నాణ్యతను పరిశీలించే అవకాశం ఉంటుంది. కానీ ఇప్పటికే ఆలస్యం కావ్వడంతో హడావుడిగా చివరి నిమిషంలో పనులు చేపట్టి తూతూమంత్రంగా మమ అనిపిస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నీరు పారేదెలా?

కాల్వల కనీస నిర్వహణ పనులు సకాలంలో జరగకపోవడంతో ప్రతి ఏటా రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. జూన్ చివరి వారంలో కాల్వలకు నీరు విడుదలైనా శివారు భూముల్లో సెప్టెంబర్ మొదటి వారానికి ఆలస్యంగా వరి నాట్లు వేయాల్సి వస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్లతో నీటిని తోడుకోవాల్సి వస్తుండడంతో రైతులకు అదనపు భారం పడుతోంది. ఈఏడాది ప్రధాన కాల్వలతోపాటు ఉప కాల్వలు గుర్రపుడెక్క, తూడు, మట్టితో పూడిపోయాయి. వేసవి సీజన్లో తాగునీటి చెరువులు నింపడమే గగనంగా మారింది. గ్రామ పంచాయతీల వారు ఎక్కడికక్కడ విద్యుత్ మోటార్లు, ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసుకుని కాల్వల్లోని నీటిని తోడి చెరువులు నింపారు. ఈ పరిస్థితుల్లో సకాలంలో డెల్టాకు సాగునీరు అందడంపై రైతులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాల్వల మరమ్మతులు చేపట్టాలని పలువురు రైతులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో వినతులు సమర్పించారు.

suryachitramagazine@gmail.com
విజయవాడ
సోమవారం
12 మే 2025
సూర్య సినిమా


# విడాకుల తర్వాత ఐటమ్ నంబర్లతో దులిపేశారు

**గ్లామర్ ఇండస్ట్రీలో కథానాయికలు హద్దులు చెరిపేసి బోల్డ్ పెర్ఫామెన్సెస్ తో చెలరేగాలి. మడికట్టుకుని కూచుంటే ఇక్కడ పనవ్వదు. లీగ్ లో దూసుకెళ్లడం కుదరదు. ఇది చాలామంది కథానాయికల ప్రత్యక్ష అనుభవం. ఇటీవల యానిమల్, గుడ్ న్యూజ్ లాంటి చిత్రాల్లో తనదైన గ్లామర్ డోస్ తో గుబులు పుట్టించిన ట్రిప్తి దిమ్రీ ప్రియుడితో బ్రేకప్ తర్వాతే బెటర్ కెరీర్ ని ఆస్వాధిస్తోంది. ఇటీవల వరుస అవకాశాలతో కెరీర్ పరంగా ఎంత బిజీగా మారిందో తెలిసిందే. సినీరంగంలో ఎదగాలనుకునే యంగ్ గాళ్స్ చాలామంది ఆరబోతతో ప్రయోజనాలను స్వయంగా సంగ్రహించారు. అయితే పెళ్లయిన కథానాయికలకు ఈ విషయంలో అంతగా వెసులుబాటు ఉండదు.**





భర్త, అత్తమామల నుంచి కొన్ని కట్టుబాట్లు అడ్డంకిగా మారతాయి. సనాతన భారతదేశంలో కోడలుపై అధికారం కొన్నిట్లో ఇబ్బందికరమైనది. కానీ విడాకులయ్యాక మాత్రం సదరు కథానాయికలకు ఫ్యామిలీ ఒత్తిళ్లు పని చేయవు. స్వయం కట్టుబాట్లు మినహా ఎదుటివారి అజమాయిషీలో ఎలాంటి కట్టుబాట్లు అడ్డంకిగా ఉండవు. బోల్డ్ కంటెంట్ ని ఎంచుకోవడానికి, అందాల ప్రదర్శనకు చిక్కులేవీ ఉండదు గనుక, ఇటీవలి కాలంలో విడాకుల తర్వాత ఐటమ్ నంబర్లతో చెలరేగిన కథానాయికల జాబితాను పరిశీలిస్తే.. అమలాపాల్, సమంత, ధనశ్రీ వర్మ లాంటి కథానాయికల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తమిళ దర్శకుడు, భర్త విజయ్ నుంచి విడిపోయిన తర్వాత అమలాపాల్ బోల్డ్ పాత్రలతో తమిళ ఇండస్ట్రీని షేక్ చేసింది. అమలా నటించిన చాలా తమిళ చిత్రాలు తెలుగులోను అనువాదమై ఆకట్టుకున్నాయి. అమలాపాల్ బ్రేకప్ తర్వాత గ్లామర్ ఎలివేషన్ లో మరింతగా చెలరేగిపోయింది. ప్రయోగాత్మక పాత్రలతోను టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయింది. ఆ తర్వాత నాగచైతన్య నుంచి విడిపోయిన స్టార్ హీరోయిన్ సమంత %-%ఊ అంటావా..%-% లాంటి స్పెషల్ సాంగ్ తో ఉగ్రూతలూగించింది. ఈ పాటలో సమంత పొట్టి దుస్తులు, థై స్లిట్ ఎలివేషన్, గుబులు రేపే అందాల ప్రదర్శన ప్రధానంగా చర్చకు వచ్చాయి. పుష్ప చిత్రం బాక్సాఫీస్ కలెక్షన్లకు ఈ పాట కూడా అదనంగా కలిసొచ్చింది. ఫ్యామిలీమ్యాన్ 2, సిటాడెల్ -హనీబన్నిలో సమంత గ్లామరస్ లుక్స్, పెర్ఫామెన్స్ కి యూత్ ఫిదా అయిపోయింది. మునుపటితో పోలిస్తే ఫ్లెక్సిబుల్ గా కనిపించింది సామ్. ఇప్పుడు లేడీ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ క్రికెటర్ చాహల్ నుంచి విడిపోయాక చెలరేగి ప్రత్యేక గీతాల్లో నర్తిస్తోంది. దిల్ రాజు బ్యానర్‌లో ఆకాశం దాటి వస్తావా? అనే డ్యాన్స్ బేస్డ్ సినిమాకి సంతకం చేసిన ధనశ్రీ, బాలీవుడ్ లో రాజ్ కుమార్ రావు చిత్రంలో ఐటమ్ నంబర్ లో నర్తిస్తోంది. భర్త నుంచి విడాకులు తీసుకున్న తర్వాత ధనశ్రీ సినిమాల్లో బిజీ అయిపోయింది. తెలుగు, తమిళం, హిందీ చిత్రాలకు చకచకా సంతకాలు చేస్తోంది. ఐటమ్ నంబర్‌లో అవకాశం వచ్చినా వదిలిపెట్టడం లేదు. రాజ్ కుమార్ రావు- వామిక గబ్బి నటిస్తున్న %-% భూల్ చుక్ మాఫ్%-% చిత్రంలో ధనశ్రీ వర్మ స్పెషల్ సాంగ్‌లో అదరగొట్టనుంది. ఈ పాట చిత్రీకరణకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇప్పటికే ఇంటర్నెట్ లో వైరల్ అయ్యాయి. ధనశ్రీ చెలరేగి అందాల్ని ప్రదర్శించిన ఫోటోలు జోరుగా వైరల్ అవుతున్నాయి.



## ఓటీటీలోకి నేరుగా వామికాగబ్బి

దేశంలో జరుగుతున్న పరిస్థితుల వల్ల పలు ఈవెంట్లు క్యాన్సిల్ అవుతున్నాయి. ఎవరూ అంత త్వరగా పబ్లిక్ లోకి వెళ్లే సాహసం చేయడం లేదు. దేశంలోని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రేపు థియేటర్లలో రిలీజ్ అవాల్సిన ఓ సినిమా ఇప్పుడు నేరుగా ఓటీటీలోకి వస్తుంది. ఈ విషయం అందరినీ ఆశ్చర్యపరుస్తున్నప్పటికీ ఇదే నిజం. వామికా గబ్బి తాజా సినిమా భూల్ చుక్ మాఫ్ మే 9న థియేటర్లలో రిలీజ్ కానున్నట్టు మేకర్స్ ఎప్పుడో ప్రకటించారు. కానీ ఇప్పుడు సడెన్ గా ఆ సినిమాను నేరుగా ప్రైమ్ వీడియోలో రిలీజ్ చేస్తున్నట్టు వెల్లడిస్తూ మేకర్స్ అనౌన్స్ చేయడంతో పాటూ దానికి గల కారణాన్ని కూడా వెల్లడించారు. రీసెంట్ గా దేశంలోని సంఘటనలు, పెరిగిన భద్రత దృష్ట్యా తాము ఓటీటీ మార్గాన్ని ఎంచుకున్నట్టు మేకర్స్ తెలిపారు. ప్రజల భద్రత, అవసరాలను దృష్టిలో ఉంచుకునే తాము తమ సినిమాను థియేటర్లలో కాకుండా ఓటీటీలో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నట్టు మడాక్ ఫిల్మ్స్ అధినేత దినేష్ విజన్ క్లారిటీ ఇచ్చారు. ఈ సిట్యుయేషన్ పాండమిక్ ను గుర్తు చేస్తున్నప్పటికీ అది, ఇది పూర్తిగా వేరు. నిర్మాతలు తీసుకున్న డెసిషన్ ను చూసి ఇది మరో ఐసోలేషన్ టైమ్ అని కామెంట్స్ చేస్తున్నారు. కరణ్ శర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రైమ్ వీడియోలో మే 16న రిలీజ్ కానుంది. రాజ్‌కుమార్ రావు నటించిన ఈ సినిమాలో సీమా పహ్వా, రఘుబీర్ యాదవ్, సంజయ్ మిశ్రా, జాకీర్ హుస్సేన్ కీలక పాత్రల్లో నటించగా ఈ సినిమాకు తనిష్క్ బాగ్చి సంగీతం, కేతన్ సోధా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు.

## ‘కథకళి’ గ్రాండ్ లాంచ్

బ్రహ్మాజీ, కమిటీ కుర్రోళ్ళు యశ్వంత్ పెండ్యాల లీడ్ రోల్స్ లో ప్రసన్న కుమార్ నాని దర్శకత్వంలో రూపొందనున్న ఇంటెన్స్ న్యూఏజ్ క్రైమ్ థ్రిల్లర్ కథకళి. మాన్యత ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రవికిరణ్ కలిదిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. నిహారిక కొణిదెల ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. హర్షిత్ రెడ్డి కెమరా స్విచాన్ చేశారు. బ్రహ్మాజీ స్క్రిప్ట్ అందించగా ఫస్ట్ షాట్ కి డైరెక్టర్ ప్రసన్న కుమార్ నాని దర్శకత్వం వహించారు. మధు దామరాజు, మైమ్ మధు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. పవన్ మ్యూజిక్ అందిస్తుండగా, జితిన్ మోహా న్ డీవోపీగా పని చేస్తున్నారు. నాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్. గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్‌గా ‘కథకళి’ ప్రేక్షకులను సస్పెన్స్, భావోద్వేగాలు, రోలర్‌కోస్టర్ రైడ్ ఎక్స్ పీరియన్స్‌ని అందించనుంది.నటీనటుల్లో అనుభవజ్ఞుడైన బ్రహ్మాజీ, తన ఇంటెన్సిటీతో క్యారెక్టర్‌కి యూనిక్ నెస్ తీసుకోస్తున్నారు. గ్రౌండెడ్ పెర్ఫార్మెన్స్‌లకు పేరున్న యశ్వంత్ పెండ్యాల, అలాగే దామరాజు మధూ ప్రీత కూడా కథలో భావోద్వేగ, డ్రామాటిక్ లేయర్స్‌కు బలం జోడిస్తున్నారు. ప్రతి పాత్ర ప్రత్యేకమైన ఆర్క్‌తో రూపొందించబడుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. మూవీ లాంచింగ్ ప్రెస్‌మీట్‌లో నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. కథా కళి టీంకి బిగ్ కంగ్రాట్యులేషన్స్. యశ్వంత్ మా కమిటీ కుర్రాళ్ళు సిని మాల్లో నటించాడు. తన కొత్త సినిమా ముహూర్తానికి నేను రావడం చాలా ఆనందంగా ఉంది. బ్రహ్మాజీ గారు యశ్వంత్ కి చాలా మంచి సపోర్ట్ ఇస్తారని భావిస్తున్నాను. ఈ సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ...కథాకళి టీంకి కంగ్రాజు లేషన్స్. బ్రహ్మాజీకి కంగ్రాట్యులేషన్స్. ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

## ఎన్టీఆర్ నీల్ అప్‌డేట్






ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ఓ పవర్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఆల్రెడీ నీల్ ఈ సినిమా షూటింగ్ ను మొదలుపెట్టగా, గత నెల 22 నుంచి ఎన్టీఆర్ కూడా సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. ఎన్టీఆర్‌నీల్ వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఫ్యాన్స్ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఈ సినిమాను ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ కర్ణాటకలో జరుగుతున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఓ కీలక షెడ్యూల్ ను ప్రశాంత్ నీల్ షూట్ చేశాడని సమాచారం. ఇదిలా ఉంటే ఈ సినిమా షూటింగ్ గురించి ఓ అప్డేట్ వినిపిస్తోంది. %శ్రీ%ఎన్టీఆర్‌నీల్ సినిమాకు సంబంధించిన ఫస్ట్ షెడ్యూల్ పూర్తైందని త్వరలోనే తర్వాతి షెడ్యూల్ మొదలు కానుందని సమాచారం. ఎన్టీఆర్ బర్త్ డే తర్వాత నెక్ట్స్ షెడ్యూల్ ఉండే అవకాశముంది. బర్త్ డే వరకు బ్రేక్ తీసుకుని మళ్లీ సెట్స్ లో జాయిన్ అవాలని చూస్తున్నాడట ఎన్టీఆర్. అయితే మే 15న ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఓ గ్లింప్స్ ను రిలీజ్ చేయనున్నారని తెలుస్తోంది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ కెరీర్లో మునుపెన్నడూ లేనంత సన్నగా, స్టైలిష్ గా తయారయ్యాడు. లుక్ విషయంలోనే కాదు ఈ మూవీలో ఎన్టీఆర్ ను నెవర్ బిఫోర్ అవతార్‌లో నీల్ ప్రెజెంట్ చేయనున్నాడట. ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్‌కే టికెట్ డబ్బులు వసూలవుతాయంటున్నారు. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ ను మేకర్స్ పరిశీలిస్తున్నారు. దీంతో పాటూ ఎన్టీఆర్ చేతిలో ప్రస్తుతం వార్2 సినిమా కూడా ఉంది. డ్రాగన్ నెక్ట్స్ షెడ్యూల్ మొదలుపెట్టే లోపు తారక్ వార్2 డబ్బింగ్ పూర్తి చేసే ఛాన్సుంది.




## కల్చర్ గిమ్మిక్క్

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను వెండి తెరపై ఆవిష్కరిస్తే దానిని ప్రజలు ఎప్పుడూ హర్షిస్తారు. ప్రజలు ఎప్పుడూ తమ సంస్కృతికి కనెక్ట్ అయి ఉంటారు. స్థానికంగా గ్రామాల్లో జరిగే అమ్మవారి జాతరలు కావొచ్చు.. పూర్వీకుల ఆచారాలతో ముడిపడిన సమకాలీన అంశాలు కావొచ్చు.. లేదా మహిళల సెంటిమెంట్ కథలు కావొచ్చు.. భాష-వేషధారణలు, వ్యవహార శైలి ప్రతిదీ ప్రజల్లో భావోద్వేగాల్ని సృష్టించే పరిభాషగా చూడాలి. దర్శకరచయితలు ఇలాంటి సన్నివేశాలను సృష్టించినప్పుడు అవి కచ్చితంగా ప్రజల్లో ఉద్వేగాన్ని రేకెత్తిస్తాయి. పరిమిత బడ్జెట్ తో తెరకెక్కి పాన్ ఇండియాలో సంచలన విజయం సాధించిన కాంతార దీనికి పెద్ద ఉదాహరణ. కర్నాటకలోని ఒక ప్రాంతం జానపద కథను అద్భుతంగా తెరపైకి తేవడంలో దర్శక రచయితలు, హీరో సక్సెసయ్యారు. గ్రామీణ వాతావరణంలో ప్రజల నమ్మకాలు, దేవతలు ప్రార్థనలు ప్రతిదీ ప్రజలకు కనెక్టయ్యాయి. పురాతన కాలం నుంచి ప్రజలకు తెలిసిన కథనే వారు తెరపై అందంగా చూపించారు. అయితే పుష్ప 2లో గంధపు చెక్కల స్మగ్లర్, ఒక మాస్ హీరోని అమ్మవారు పూనడం, అతడు కూతురు సెంటిమెంటుతో రగిలిపోవడం వగైరా వగైరా సన్నివేశాలపై కొన్ని విమర్శలు ఉన్నాకానీ.. ఆయా సన్నివేశాలు అడవి బిడ్డలకు కనెక్టివిటీ ఎలిమెంట్ అని అర్థం చేసుకున్నారు. అడవిలో గిరిజనులు గంగమ్మ జాతరకు ఇచ్చే ప్రాధాన్యత ఎంతో గొప్పది. జాతరలో అమ్మవారి పూనకాన్ని ప్రత్యక్షంగా చూసిన వారికి ఆ విషయం అవగతమవుతుంది. సన్నివేశాన్ని కొంత అతిశయోక్తిగా చూపించినా కానీ, అది వాస్తవికతతో కూడుకున్న ప్రతిబింబంగా కనిపించింది. అందుకే ప్రజలకు అది బాగా కనెక్టయింది.





తెలుగు సంస్కృతిలో పల్లె పట్టు సంస్కృతిలో అమ్మవారి జాతరలకు చాలా ప్రాధాన్య ఉండటం మాస్ కి కనెక్టింగ్ ఎలిమెంట్. ఇటీవల %-%కేసరి 2%-% లో అక్షయ్ కుమార్ కథకళి గెటప్‌లో కనిపించారు. కేరళ సంస్కృతిలో కథకళి ఒక భాగం. కానీ శంకర్ నారాయణన్ పాత్రకు కథకళితో సంబంధం ఏమిటి? అతడి జీవితకథలో అలాంటి ఆధారాలేవీ లేవు కదా! అని విమర్శలు వచ్చాయి. కానీ కథకళి గెటప్ లో అక్షయ్ ప్రయత్నాన్ని అభినందించని వారు లేరు. పుష్ప 2లో గంగమ్మ జాతరలో అమ్మవారి గెటప్ మాస్ ని ఆకర్షించినంతగా అక్షయ్ కథకళి గెటప్ ఆకర్షించకపోవడానికి వాస్తవికత లేకపోవడం ఒక కారణం. కొన్నిసార్లు సన్నివేశాన్ని ప్రజలకు కనెక్ట్ చేయడానికి ఫిక్షనల్ గా ఇలాంటివి సృష్టించడం సృజనాత్మక స్వేచ్ఛగా భావించాలి. దీనికి మేకర్స్ ని నిందించాల్సిన పని లేదు. సినిమా అనేది ఫక్తు వ్యాపారం. దీనికి మార్కెటింగ్ జిమ్మిక్కులు అవసరం. అందుకే కేసరి2లో ఇలాంటి ఒక సన్నివేశాన్ని దర్శకుడు జోడించారు. అయితే ఆ సన్నివేశాన్ని సందర్భానికి తగ్గట్టుగా అతికేలా రూపొందించడంలో విఫలమైతే ఇబ్బంది ఎదురవుతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.